
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

ఆదివారం 15 జూన్ 2025

నీట్‌లో జిల్లాకు ఉత్తమ ఫలితాలు

● వైద్య విద్యకు 80 శాతం మంది అర్హత

నెల్లూరు(విద్య), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్-అండర్ గ్రాడ్యుయేట్ (నీట్-యూజీ) ప్రవేశ పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో జిల్లాకు ఉత్తమ ర్యాంకులు లభించాయి. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మే 4వ తేదీన నీట్ పరీక్షను నిర్వహించగా, జిల్లా వ్యాప్తంగా 2,913 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇటీవల ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు తాజాగా ఫలితాలను ప్రకటించగా జిల్లాలో 80శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి వైద్యవిద్య ప్రవేశాలకు అర్హత సాధించారు.

అత్యుత్తమ ర్యాంకులు ఇవే..

నీట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మెడికల్ విభాగంలో జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. నారాయణ మెడికల్ అకాడమీకి చెందిన విద్యార్థుల్లో వివిధ కేటగిరిలో ఎస్.ఈ. కవిన్ 161వ ర్యాంకు, పి.శ్రీరామ్ 253, ఎస్.యోగేష్ కార్తీక్ 323, ఎం.వెంకట శ్రీనివాస్ 515, ఎస్.వైష్ణవ్ కుమార్ 546, పి.లలిత్ శ్రీహాస్ 563, టి.సుభాష్ శంకర్ 804, ఎం.విశ్వక్ 955, పి.కత్రివేల్ 962వ ర్యాంక్ సాధించారు. అలాగే విశ్వసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో 720 మార్కులకు బి.భానుశ్రీ సులోచన 543 మార్కులు, వి.హరిణి 542, ఎం.చేతన్ 531 సొంతం చేసుకున్నారు. డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల విద్యార్థిని సి.జాహ్నవి 588 మార్కులు సాధించింది.

ఉత్తమ వైద్యుడిగా సేవలందిస్తా



అమ్మానాన్న రాజశేఖర్, శ్రీలక్ష్మి ప్రభుత్వ ఉపాధ్యాయులు. వీరి ప్రోత్సాహంతోనే చదువులో ఉత్తమంగా రాణిస్తున్నాను. కళాశాలలో అధ్యాపకులు అందించిన విద్యా విధానంతో నీట్‌లో 563వ ర్యాంకు సాధించాను. అందరి ప్రోత్సాహం, సహకారంతో వైద్యవిద్యలో ఉత్తమంగా రాణించి ఉత్తమ వైద్యుడిగా సేవలందిస్తాను.

- లలిత్ శ్రీహాస్, 563వ ర్యాంకర్, నెల్లూరు

రేడియాలజిస్ట్ అవుతా



తల్లిదండ్రులు లావణ్య, వంశీకృష్ణల సహకారంతో విద్యలో ఉత్తమ ప్రతిభ చూపుతున్నాను. అధ్యాపకులు నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించడంతో నీట్‌లో 955వ ర్యాంక్ సాధించాను. అందరి ఆశయాలకు అనుగుణంగా వైద్యవిద్యలో ప్రతిభ చూపి రేడియాలజిస్ట్‌గా సేవలందిస్తాను.

- ఎం.విశ్వక్, 955వ ర్యాంకర్, నెల్లూరు

న్యూరాలజిస్ట్‌గా సేవలందిస్తా



చిన్నప్పటి నుంచే అమ్మానాన్న శ్రీలక్ష్మి, రవికుమార్‌లు నన్ను ఎంతో ప్రోత్సహించారు. అధ్యాపకులు అందించిన సహకారం, ఉత్తమ బోధనతోనే నీట్‌లో 588 మార్కులతో ఓపెన్‌లో 2,505వ ర్యాంక్ సాధించాను. నచ్చిన కళాశాలలో సీటు సాధించి వైద్య విద్యలో ఉత్తమంగా రాణించి న్యూరాలజిస్ట్‌గా సేవలిందిస్తాను.

- జాహ్నవి, 2,505వ ర్యాంకర్

బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ.5 కోట్లు విడుదల

నెల్లూరు (సాంస్కృతికం) జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని బారాషహీద్ దర్గా అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5కోట్లు విడుదల చేసింది. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక తొలిసారిగా జరుగుతున్న రొట్టెల పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి పనులు, ఏర్పాట్ల కోసం ఈ నిధులు విడుదల చేశారు. ఈ నిధులు విడుదల కావడానికి కృషి చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నాటికి నేటికి ఎంత తేడా!

వైసీపీ హయాంలో 1.9 లక్షల మందికి సాయం

కూటమిలో 2.48 లక్షల మందికి ప్రయోజనం



నగరంలో కిటకిటలాడుతున్న ఓ దుకాణం



సందడిగా సండే మార్కెట్

నెల్లూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : చదువుకునే విద్యార్థులకు అందించే విద్యాసాయం విషయంలో గత వైసీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి డబ్బుల విషయంలోనే కాదు... వాటి వినియోగంలోనూ తేడా కనిపిస్తోంది. వైసీపీ హయాంలో అమ్మఒడి పథకం కింద 1.9 లక్షల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 13వేలు చొప్పున 247 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది. కూటమి ప్రభుత్వం 2.48 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.13వేలు చొప్పున 322.4 కోట్ల రూపాయలను తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేసింది. ఒకటో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంకా డబ్బులు చెల్లించాల్సి ఉంది. వీటిని కలుపుకుంటే కూటమి ప్రభుత్వం ఇచ్చే మొత్తం మరో రూ.10 కోట్లకుపైగా పెరుగుతుందని అంచనా. విద్యాసాయం కింద వైసీపీ కన్నా కూటమి ప్రభుత్వం రూ.85 కోట్లు అదనంగా తల్లుల ఖాతాలో జమ చేస్తోంది. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు ఇవ్వడంతో ప్రభుత్వ ఖజానాపై ఈ మేరకు అదనపు భారం పడింది.

● **మార్కెట్లో సందడి**

ఇక వినియోగం విషయానికి వస్తే వైసీపీ హయాంలో విద్యాసాయం కింద అమ్మఒడి పథకం ద్వారా ఇచ్చిన డబ్బుల్లో ఎక్కువ భాగం పక్కదారి పట్టాయనే చెప్పాలి. తొలి ఏడాది ఆ డబ్బులతో విచ్చలవిడిగా సెల్ ఫోన్లు కొన్నారు. రెండు, మూడు సంవత్సరాల్లో పండగలు, కుటుంబ ఖర్చులకు ఎక్కువ భాగం ఖర్చు చేశారు. అయితే ఈసారి తల్లికి వందనం నిధుల వ్యయంలో ఖచ్చితమైన తేడా కనిపిస్తోంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కాలుచేయి సర్దుకునేందుకు కాస్త సమయం పట్టినా సరియైన సమయంలో తల్లుల ఖాతాలో నగదు జమ చేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన రోజునే తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించి, డబ్బులు జమ చేశారు. పిల్లల విద్య కోసం తల్లిదండ్రులు ఖర్చు చేసే సమయం ఇది. ఎంత పేదవారైనా, ఏ తరగతి విద్యార్థులకైనా యూనిఫారం, పుస్తకాలు, బ్యాగులు, చెప్పులు, స్కూలు ఫీజులు చెల్లించక తప్పదు. ఎన్ని బాధలున్నా వాయిదా వేయడానికి వీల్లేని ఖర్చులివి. సరిగ్గా ఈ సమయంలో తల్లుల ఖాతాల్లో డబ్బులు పడటంతో అందులో ఎక్కువ భాగం పిల్లల చదువుల కోసమే ఖర్చు చేస్తున్నారు. శనివారం నెల్లూరు నగరంలో పిల్లలకు అవసరమైన యూనిఫాం దుస్తులు, పుస్తకాలు, స్కూలు బ్యాగులు, చెప్పుల దుకాణాలు పిల్లలు, తల్లిదండ్రులతో రద్దీగా కనిపించాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను వెంటబెట్టుకుని షాపింగ్‌కు వచ్చి వారికి అవసరమైనవి, అందులోనూ వారికి నచ్చినవి కొనిచ్చి సంతోషంగా వెనుతిరిగే దృశ్యాలు కనిపించాయి. ట్రంకు రోడ్డు, సండేమార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లోని దుకాణాలు కళకళలాడుతూ కనిపించాయి.



స్కూలు సామగ్రి కొనుగోలు చేసిన ఓ కుటుంబం

నిన్న మధ్యప్రదేశ్.. నేడు గుజరాత్ కారు!

- ఒక కేసును విచారిస్తుండగా మరొకటి వెలుగులోకి..
- తాజాగా రూ.3.06 కోట్ల స్వాధీనం?
- పోలీసుల అదుపులో అనుమానితులు
- ఇది హవాలా డబ్బేనా!?.. ముమ్మరంగా విచారిస్తున్న పోలీసులు

మర్రిపాడు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ముంబయి జాతీయ రహదారిపై రూ.కోట్లు విలువైన కరెన్సీ రవాణా అవుతోందా!? అంటే అవుననే అనిపిస్తోంది. ఈ నెల 13వ తేదీన హైవేపై మధ్యప్రదేశ్ కారును కారును వదిలి పరారైన నలుగురు అనుమానితులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. కారులో 4.50 కోట్ల నగదును తరలిస్తూ పథకం ప్రకారం యజమానికి తెలియకుండా కాజేసేందుకు విశ్వప్రయత్నం చేసినట్లు తెలిసింది. వెంటనే అప్రమత్తమైన జిల్లా పోలీస్ యంత్రాంగం ముమ్మరంగా తనిఖీలు చేస్తుండగా, శుక్రవారం పడమటినాయుడుపల్లిలో గుజరాత్‌కు చెందిన మరో కారు పోలీసులకు చిక్కింది. ఆ కారులో రూ.3.06 కోట్ల నగదును గుర్తించి, రెవెన్యూ అధికారుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. తొలుత మధ్యప్రదేశ్ కారులో డబ్బులతో పరారైన కేసును విచారిస్తుండగా మరోకేసులో గుజరాత్ కారు దొరకడంతో పోలీసులకు అర్థం కాక తలలు పట్టుకుంటున్నట్లు సమాచారం. సదరు కారులో కొందరు అనుమానితులను కూడా పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిసింది. లోతైన విచారణ కోసం అనుమానితులను నెల్లూరుకు తరలించినట్లు సమాచారం. ఇదంతా హవాలా డబ్బు అయి ఉండవచ్చని స్థానికులు అంటున్నారు.



గుజరాత్ కారులో లభించిన రూ.3.06 కోట్ల నగదు

'మాలకొండ' ఆదాయం రూ.17.08 లక్షలు

వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామికి శనివారం భక్తుల నుంచి రూ.17,08,230 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదానం ద్వారా రూ.7,66,355, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.5,04,800, లడ్డూ ప్రసాదం విక్రయాల ద్వారా రూ.2,51,160, తలనీలాలు రూ.79,475, విరాళాల ద్వారా రూ.30 వేలు తదితర వాటి ద్వారా ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

వెంగమాంబ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

దుత్తలూరు(ఉదయగిరి), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో ఉన్న వెంగమాంబ పేరంటాలు అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, అధికారులు సర్వంసిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అంకురార్పణతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు వెంగమాంబ వంశస్థులైన పచ్చవ కుటుంబ సభ్యులు అమ్మవారికి పసుపు, కుంకుమ తీసుకొస్తారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. వెంగమాంబ దేవర ఇంట్లో జరిగే పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. వెంగమాంబ జన్మించిన గ్రామమైన వడ్డిపాళెం పచ్చవ దేవర ఇంట్లో పసుపు దంచే కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించనున్నారు. పసుపు దంచేందుకు మహిళలు పోటీపడతారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నర్రవాడలోని వెంగమాంబ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భారీ ఎత్తున పేరంటాలు, వివిధ దేవతామూర్తుల ప్రభలను ఏర్పాటుచేశారు. భక్తుల కోసం రంగుల రాట్నాలు తదితరాలు సిద్ధం చేశారు.



సిద్ధమవుతున్న అమ్మవారి లడ్డూ ప్రసాదం



బైక్‌పై మైక్ పెట్టుకుని ప్రచారం చేస్తున్న టీచర్ పెంచలపుల్లయ్య.

అయ్యా.. మీ పిల్లల్ని మా బడిలోనే చేర్పించండి!

- రాష్ట్ర ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తోంది
- గ్రామాల్లో ఓ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

ఆయన కలువాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయుడు. పేరు జీ.పెంచల పుల్లయ్య. పిల్లలను బడిబాట పట్టించేందుకు వినూత్న కార్యక్రమం చేపట్టారు. తన మోటారు సైకిల్‌పై మైక్ పెట్టుకుని గ్రామాల బాట పట్టారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, రాజుపాళెం, మాదన్న గారిపల్లె, వెంకటరామరాజుపేట, ఉయ్యా పల్లి, యర్ర బల్లి గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను మైక్ ద్వారా ప్రజలకు వివరించారు. ప్రభుత్వ బడుల్లో చేరిన విద్యార్థులకు పాఠశాలకు వచ్చిన రోజే విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం పథకం ద్వారా నగదు పంపిణీ, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఇలా అనేక సౌకర్యా లను వివరించారు. ఆట, పాటలతో పాటు క్వాలిఫైడ్ టీచర్లతో మంచి విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు ఆలోచించి తమ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని అభ్యర్థిం చారు. ఓ ఉపాధ్యాయుడు బైక్‌పై తిరుగుతూ ఇలా అభ్యర్థించడం గ్రామస్థులను ఆకట్టుకుంది.

- కలువాయి, (ఆంధ్రజ్యోతి)



ప్రభుత్వ బడుల్లో ఉన్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్న పెంచల పుల్లయ్య

స్వల్పంగా పెరిగిన నిమ్మ ధరలు



పొదలకూరు, జూన్ 14 (ఆంధ్ర జ్యోతి): స్థానిక నిమ్మ మార్కెట్‌లో నిమ్మ కాయల ధరలు స్వల్పంగా పెరిగాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో కాయలు రూ. 30 నుంచి రూ.40 వరకు పలుకుతున్నాయి. దీంతో శనివారం పొదలకూరు మార్కెట్‌కు కాయలు ఎక్కువగా వచ్చి నట్లు వ్యాపారులు వెల్లడించారు. వర్షాల కారణంగా కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ ప్రాంతం నుంచి ఢిల్లీ మార్కెట్‌కు నిమ్మ కాయలు ఎగుమతులు రెండు రోజులుగా లేకపోవడంతో ధరలు స్వల్పంగా పెరిగి నట్లుగా వ్యాపారులు తెలిపారు. ఈ ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టే పరిస్థితి ఉందంటున్నారు. ఇటీవల మార్కెట్‌కు నిమ్మకాయలు అధికంగా వస్తుండడంతో నిమ్మ మార్కెట్ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది.

నెల్లూరు రెడ్‌క్రాస్‌కు అవార్డులు

- కృష్ణపట్నం పోర్టుకు ప్రతిభా పురస్కారం



మంత్రి సత్యకుమార్ నుంచి అవార్డు అందుకుంటున్న రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ జనార్దనరాజు

నెల్లూరు (వైద్యం), కావలి జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రెడ్‌క్రాస్ తరఫున అత్యధికంగా రక్తం సేకరించినందుకుగాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అవార్డును అందజేశారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. 2023-24లో 16,401 యూనిట్లు, 2024-25లో 15,743 యూనిట్ల రక్తం సేకరించినందుకు రెడ్‌క్రాస్ పాలక మండలి వైస్ చైర్మన్ చమర్తి జనార్దన్‌రాజు, రెడ్‌క్రాస్ రక్తనిధి కన్వీనర్ చంద్రగిరి అజయ్ బాబులకు ప్రత్యేక అవార్డులు దక్కాయి. అలాగే ఇండస్ట్రీ, పబ్లిక్ సెక్టార్ విభాగానికి చెందిన కౌషల్‌సింగ్, అదాని కృష్ణపట్నం పోర్టుకు చెందిన సేఫ్టీ హెడ్ సురేంద్రకుమార్‌కు ప్రతిభా పురస్కారాలు అభించాయి. అలాగే, జిల్లాలో 119 సార్లు రక్తదానం చేసిన రక్తదాన మోటివేటర్ మదనపల్లి మధుసూదన్ రావుకు కూడా మంత్రి సత్యకుమార్ అవార్డులు అందజేశారు. అలాగే, కావలి రెడ్‌క్రాస్ రక్త నిల్వ కేంద్రానికి 5 అవార్డులు లభించాయి. సేవియర్స్ వలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్, ఐఎంఏ తరఫున డాక్టర్ టీ.రమ్య, విశ్వోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిపాలనాధికారి కే. రామకృష్ణ, రెడ్‌క్రాస్ చైర్మన్ డీ. రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు అవార్డులు అందుకున్నారు.

ఆటోడ్రైవర్ నిజాయితీ

మనుబోలు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై పడిఉన్న బ్యాగును ఆటోడ్రైవర్ గుర్తించి శనివారం పోలీసులకు అందచేసి నిజాయతీ చాటుకున్నాడు. తిరుపతిజిల్లా కురుగొండ ప్రాంతానికి చెందిన ఖాదర్‌బాషా అనే ఆటో డ్రైవర్ నెల్లూరుకు వెళ్లి వస్తుండగా మనుబోలు జూనియర్ కళాశాల ఎదురుగా రోడ్డుపై ఓ బ్యాగును గుర్తించి, మనుబోలు పోలీసులకు అప్పగించాడు. బ్యాగులో రూ.800 నగదు, వెండి గొలుసులు, బ్యాంకు పుస్తకాలు, ఏటీఎం కార్డులు ఉండడాన్ని ఎస్‌ఐ శివరాకేష్ గుర్తించి, సదరు బాధి తులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. గూడూరుకు చెందిన మస్తాన్‌వలీ కుటుంబ సభ్యులకు బ్యాగును, వస్తువులను పోలీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ఖాదర్ బాషాను పోలీసులు అభినందించారు.

కట్నం వేధింపులపై ఫిర్యాదు

నెల్లూరురూరల్, జూన్ 14,(ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డిపేటకు చెందిన కులపాక వనజాక్షికి 2012లో వివాహమైంది. భర్త మద్యానికి బానిసై అదనపు కట్నం కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వనజాక్షి శనివారం ఫిర్యాదు చేశారని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని సీఐ జీ. వేణు తెలిపారు.

రోకలిబండతో భర్త దాడి : భార్య మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్

నెల్లూరు(క్రైం), జూన్ 14 (ఆంధ్ర జ్యోతి): రోకలి బండతో భార్యపై భర్త దాడిచేయడంతో ఆమె అక్క డిక్కడే మృతిచెందింది. ఈ ఘటన నగరంలోని బాలాజీనగర్ గౌడ్ హాస్టల్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు, బాలాజీనగర్ గౌడ్‌హాస్టల్ సమీపం లో ఎల్ విజయ్‌చంద్ర, శైలజ(46) దంపతులు ఉం టున్నారు. వారికి బీటెక్, పదవ తరగతి చదువుతున్న కుమారులున్నారు. విజయ్ చంద్ర ట్రెజరీ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. శైలజ తండ్రి చెన్నైలో ఉంటూ మృతిచెందాడు. ఆయనకు చెందిన ఆస్తులు తమకు రావాలంటే కొంత నగదు ఖర్చు చేయాలని భర్తకు చెప్పి అతడితో పెద్దమొత్తంలో నగదు ఖర్చు పెట్టించింది. దీంతో విజయ్‌చంద్ర అప్పులపాల య్యాడు. ఈ క్రమంలోనే భర్తపై శైలజ అనుమానం పెంచుకుంది. ఆయన విధులకు వెళ్లినా వీడియోకాల్ చేసి వేధించేది. తరచూ భర్తతో గొడవపడుతూ ఉండటంతో తండ్రితో ఎందుకు గొడవ పడుతున్నా వని కుమారులు అడగ్గా వారితోనూ గొడవ పడేది. ఆమె ప్రవర్తనతో భర్త విసిగిపోయాడు. శనివారం మధ్యాహ్నం విజయ్‌చంద్ర ఇంట్లోనే ఉండగా, భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన భర్త పక్కనే ఉన్న రోకలిబండతో శైలజ తలపై మోదాడు. దీంతో తలకు తీవ్రగాయమై ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. డయల్ 112 ద్వారా సమాచారం అందుకున్న నగర ఇన్‌చార్జ్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ కే. సాంబశివరావు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. హత్యకు దారితీసిన పరిస్థితులను పిల్లలనడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పెద్ద కుమారుడు శ్యామ్‌సాత్విక్ ఫిర్యాదు చేయడంతో ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జీజీహెచ్‌కి తరలించారు.

లోను తీర్చాలని బెదిరింపు

నెల్లూరురూరల్, జూన్ 14,(ఆంధ్రజ్యోతి) : రాయల్ ఎన్‌ఫీల్డ్ బులెట్ తీసుకున్నారని, అందుకు మీరు లోను చెల్లించాలని మండలంలోని ఉప్పుటూరుకి చెందిన రాపూరు హరిబాబుకు టాటా క్యాపిటల్ కంపెనీ నుంచి శనివారం ఫోన్ వచ్చింది. అతనికి అనుమానం వచ్చి నెల్లూరులోని ఆ కంపెనీకి వెళ్లి విచారించగా, అది నకిలీ ఫోన్‌కాల్ అని తేలింది. పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బాధితుడు తమకు ఫిర్యాదు చేశాడని సీఐ గుంజి వేణు పేర్కొన్నారు.

అన్నపై తమ్ముడి దాడి

నెల్లూరురూరల్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందమూరులో శనివారం అన్నపై తమ్ముడు దాడికి పాల్పడ్డాడు. రూరల్ సీఐ గుంజి వేణు కథనం మేరకు, పొలం వద్ద ఏర్పడిన వివాదంలో రవీంద్ర తన సోదరుడైన వెంకటేశ్వర్లుపై వాటర్ బాటిల్‌తో దాడి చేయగా కన్ను వద్ద గాయమైంది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఏపీసీసీబీఏ కార్యవర్గం ఎన్నిక



కొత్తగా ఎన్నికైన ఏపీసీసీబీఏ జిల్లా కమిటీ

నెల్లూరు(హరనాథపురం), జూన్ 14 (ఆంధ్ర జ్యోతి): ఏపీసీసీబీఏ జిల్లా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ ఎన్నిక జరిగింది. ఏపీసీసీబీఏకి జిల్లా అధ్యక్షుడిగా ఎస్. శ్రీదివ్య, ఉపాధ్యక్షులుగా కే. బాలకృష్ణయ్య, కే. సుధీర్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా డీ. వర్ధన్‌రాజు, సహాయ ప్రధాన కార్యదర్శిలుగా ఎం. సుబ్రహ్మణ్యం, కే. హరిప్రసాద్, కార్యదర్శిగా సీహెచ్ సుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కే. వెంకటరావు, సహాయ కార్యదర్శిగా కే. రోహిత్, ట్రెజరర్‌గా కే.కళ్యాణ్‌చక్రవర్తి, డైరెక్టర్లుగా వీ.హరీష్, వీ. దినేష్, కే. మహేష్‌కుమార్, ఎస్‌డీ అకిలాపర్వీన్, ఎన్.నాగరాజు, బీ. రాధిక, ఐ. రాజేష్ తదితరులు ఎన్నికయ్యారు.

సామూహిక యోగాకు విశేష స్పందన

- ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్



యోగాసనాలు చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్

నెల్లూరు(విద్య), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 21న నిర్వహించే యోగా దినోత్సవానికి ప్రజలను సన్నద్ధం చేసేందుకు జిల్లా సైనిక సంక్షేమ శాఖ, ఎన్‌సీసీ సంయుక్తంగా నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన సామూ హిక సన్నాహక యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కే .కార్తీక్ అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలంతా కూడా యోగాలో భాగస్వాములు కావాలన్న లక్ష్యంతో చేస్తున్న యోగాను అందరూ ఆదరిస్తు న్నారన్నారు. ఈనెల 21న గ్రామ, వార్డు స్థాయిల్లో 7వేల ప్రాంతాల్లో 124 మంది మాస్టర్ ట్రైనర్‌లు, ఐదువేల మందికి పైగా సచివాలయాల యోగా అభ్యాసకుల చేత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ నందన్, జిల్లా సైనిక సంక్షేమాధికారి జీ.హరికృష్ణ, డీఎస్‌డీవో ఆర్‌కె.యతిరాజ్, సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, ఆర్‌డబ్ల్యూ ఎస్, పంచాయితీరాజ్ ఎస్‌ఈలు వెంకటరమణ, అశోక్‌కుమార్, మెప్మాపీడీ లీలారాణి, యోగా గురువులు స్వప్న, ముత్యాల రవీంద్ర, ఎన్‌సీసీ కేడెట్స్, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళను బెదిరించి సెల్‌ఫోన్లు దోచుకెళ్లారు!

- వాహన తనిఖీల్లో నిందితుల అరెస్ట్



నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్‌ఐ అబ్దుల్ రజాక్

నెల్లూరు(క్రైం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా వెళుతున్న మహిళను చంపుతామని బెదిరించి, సెల్‌ఫోన్లను దోచుకెళ్లిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను శనివారం చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ అబ్దుల్ రజాక్ విలేకరులకు వెల్లడించారు. నగరంలోని ముత్తుకూరు బస్టాండు హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో ఓ బాయిస్ హాస్టల్ ఇన్‌చార్జిగా రమాదేవి పనిచేస్తున్నారు. ఈనెల 13 సాయంత్రం ఆమె పెట్రోల్ బంకు వద్ద నుంచి హాస్టల్‌కు నడిచి వెళుతుండగా జ్యూస్‌షాపు వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై ఆమెను అడ్డుకున్నారు. చంపుతామని బెదిరించి ఆమె చేతిలో ఉన్న రెండు సెల్‌ఫోన్లను దోచుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ అబ్దుల్ రజాక్ తన సిబ్బందితో కలిసి సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం ఎస్‌ఐ అబ్దుల్ రజాక్ తన సిబ్బందితో కలిసి ఎస్-2 థియేటర్ రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు. విజయమహల్ గేటు వైపు నుంచి బైక్‌పై వస్తున్న సంతపేట బుజ్జమ్మ రేవుకు చెందిన ఎ శ్రీకర్, ఎం సిద్దులు పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో ఎస్‌ఐ తన సిబ్బందితో కలిసి వారిని వెంబడించి పట్టుకున్నారు. ఎస్‌ఐ ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. దీంతో పోలీసులు స్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించారు. రమాదేవిని బెదిరించి సెల్‌ఫోన్లను దోచుకెళ్లినట్లు నిందితులు అంగీకరించడంతో వారిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్‌లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. శ్రీకర్‌పై సంతపేట పోలీసు స్టేషన్‌లో హత్యాయత్నం, కొట్లాట కేసులు, సిద్దుపై కొట్లాట కేసు ఉందని ఎస్‌ఐ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసిన సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు అభినందించారు.

గంజాయి విక్రేతల అరెస్ట్



నిందితుల వివరాలు తెలుపుతున్న ఇన్‌స్పెక్టర్ దశరథరామారావు

నెల్లూరు(క్రైం), జూన్ 14 (ఆంధ్ర జ్యోతి): ఒడిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకువచ్చి నెల్లూరులో అధిక ధరలకు విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలు నగరంలోని సంతపేట పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ జీ. దశరథ రామారావు శనివారం విలేకరులకు వెల్లడించారు. మూలాపేట కోనేటి మిట్ట ప్రాంతానికి చెందిన పీ. రాజేష్ తన స్నేహితులైన చెన్నైకి చెందిన ఏ. జేమ్స్, నెల్లూరు గుప్తాపార్క్ సెంటర్‌కి చెందిన పీ. వెంకట హరీష్ అలియాస్ హరీష్‌ల ద్వారా కొంతకాలంగా ఒడిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని తెప్పిస్తు న్నారు. ఒడిస్సా రాష్ట్రంలో కేజీ గంజాయిని రూ.2,300 చొప్పున కొనుగోలు చేసి నెల్లూరుకి తీసుకువస్తున్నారు. అనంతరం గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ దశరథరామారావు, ఎస్‌ఐ జీ. బాలకృష్ణ తమ సిబ్బందితో కలిసి గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌లో ద్విచక్ర వాహనాల పార్కింగ్ కేంద్రం సమీపంలో గంజాయి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న రాజేష్, జేమ్స్, హరీష్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మూడుకేజీల గంజాయి, ఓ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చెడు వ్యసనాలకు బానిసై నగదు కోసం గంజాయి విక్రేతలుగా మారారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసిన సిబ్బంది శ్రీహరి, లావణ్యకుమార్ రాజా, అల్లాభక్షు, సురేంద్రబాబు, గోపి, కేవీ. సుదర్శన్, తిరుపతిలను ఎస్పీ అభినందించారు.

22న మిస్టర్ సింహపురి స్టీల్‌మెన్ బాడీ బిల్డింగ్ పోటీలు

కావలిటౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి) : కావలిలో ఈనెల 22న మిస్టర్ సింహపురి స్టీల్‌మెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్-2025 పోటీలు, ఉమెన్ ఫిజిక్ మోడలింగ్ ప్రదర్శన నిర్వహించనున్నట్లు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మాధవరెడ్డి తెలిపారు. శనివారం బాపూజీనగర్‌లోని క్రంచ్ ఫిట్‌నెస్ సెంటర్‌లో జిల్లా అసోసియేషన్ ఆర్గనైజర్స్ కార్యదర్శి బీజగన్, గౌరవ సలహాదారుడు బుర్లా శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మాగుంట పార్వతమ్మ రోడ్డులోని బృందావనం కల్యాణ మండపంలో 22వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. 10 క్యాటగిరీలుగా నిర్వహించే ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి 150 మంది బాడీ బిల్డర్స్ పాల్గొంటారన్నారు. అలాగే శరీర సౌష్టవం, వ్యాయామం పట్ల మహిళల్లో చైతన్యం కల్పించేందుకు ఉమెన్ ఫిజిక్ మోడలింగ్ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ బాడీ బిల్డింగ్ క్రీడాకారిణి యుపీకి చెందిన సంధ్యన డలక్, తమిళనాడు రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి మిస్టర్ ఇండియా సనాస్ బేగంలు పాల్గొని (డెమో) ప్రదర్శన ఇస్తారన్నారి తెలిపారు.

భక్తులతో నిండిన కోన

రాపూరు : పెంచలకోన క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చే ఐదవ శనివారం కావడంతో పాటు వరుసగా రెండు రోజులు సెలవులు రావడం శుక్రవారం రాత్రే క్షేత్రానికి భక్తులు చేరుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారి అభిషేకంలో పాల్గొని శ్రీవారి నిజరూపాన్ని దర్శించుకున్నారు. ఉదయం శ్రీవారి కల్యాణం వైభవంగా జరిగింది. సాయంత్రం తిరుచ్చి ఉత్సవం, సహస్ర దీపాలంకరణ, ఊంజల్‌సేవ, రాత్రి క్షేత్రోత్సవం జరిగినట్లు ఉప కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

దాడి కేసులో నిందితుడి అరెస్ట్

నెల్లూరు(క్రైం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కత్తితో దాడిచేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు, నగరా నికి చెందిన కృష్ణ మూలాపేట రావి చెట్టు సెంటర్‌లో బైక్ మెకానిక్ షాపు నిర్వహిస్తు న్నాడు. ఇరుగాళమ్మ సంఘానికి చెందిన వేణు ఈ నెల 12న బైక్ రిపేర్ చేయించు కునేందుకు మెకా నిక్ షాపు వద్దకు వచ్చాడు. వస్తువులు తెచ్చుకోమని కృష్ణ సూచించగా అతడితో గొడవపడ్డాడు. షాపులో ఉన్న కృష్ణ బావమరిది వెంకటేష్, షాపులో పనిచేసే మరో వ్యక్తి వేణును అడ్డుకోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత అక్కడికి వచ్చిన వేణు కత్తితో కృష్ణపై దాడి చేస్తుం డగా వెంకటేష్ అడ్డుకోవడంతో అతనిపై దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు చిన్నబజారు పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ మహబూబ్‌బాషా శనివారం నిందితుడిని అరెస్ట్ చేశారు.

నీట్ ఫలితాల్లో 'ప్రైవేట్' హవా!



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో 'విశ్వసాయి' అధ్యాపకులు

నెల్లూరు(విద్య), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్ ఫలితాల్లో నెల్లూరులోని ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు హవా సృష్టించారు. పలు కేటగిరీల్లో వైద్య కోర్సుల ప్రవేశాలకు అర్హత సాధించారు. విశ్వసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆ కళాశాలలో జరిగిన అభినందన సమావేశంలో ఆయన మాట్లాడారు. 720 మార్కులకు బి.భానుశ్రీ సులోచన 543 మార్కులు, వి.హరిణి 542, ఎ.చేతన్ 531 మార్కులు సాధించారన్నారు. మొత్తం 103 మంది ఎంబీబీఎస్, బీడీఎస్‌లలో చేరేందుకు అర్హత సాధించారని తెలిపారు. అధ్యాపకుల కృషి, విద్యార్థుల పట్టుదలతోనే ఈ విజయాలు సాధించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జి.కృష్ణమోహన్, చైర్‌పర్సన్ ఎన్.రుక్మిణి సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నారాయణ విద్యార్థులకు అభినందన

- 'నారాయణ' విజయకేతనం

నారాయణ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సొంతం చేసుకున్నారని ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓపెన్ కేటగిరీలో ఎస్‌ఈ.కవిన్ 161వ ర్యాంకు, పి.శ్రీరామ్ 253, ఎన్.యోగేష్ కార్తీక్ 323, ఎం.వెంకట శ్రీనివాస్ 515వ ర్యాంక్, ఎస్.వైష్ణవ్ కుమార్ 546, పి.లలిత్ శ్రీహాస్ 563, టి.సుబాష్‌శంకర్ 804, ఎం.వి శ్వక్ 955, పి.క్రతివేల్ 962వ ర్యాంక్ సాధించారన్నారు. మొత్తం 9 మంది 600లకు పైగా మార్కులను, 32 మంది 550కుపైగా, 74 మంది 500లకుపైగా, 172 మంది 450 మార్కులు సాధించినట్లు తెలిపారు.

డాక్టర్ కిషోర్స్ రత్నంకు ఉత్తమ ఫలితాలు



డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ విద్యార్థిని సి.జాహ్నవి 588 మార్కులతో ఓపెన్ కేటగిరిలో 2,505వ ర్యాంకు, సిహెచ్.లయవర్షిత జనరల్ కేటగిరీలో 7462వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రజ్ఞశ్రీ 99.61 పర్సంటైల్, డి.సిరి 97.86, సిహెచ్.శేషాజానకి శ్రీరామ్ 95.15, ఎన్.తనూజ 94.59, వై.చరణ్‌కుమార్‌రెడ్డి 94.52, కె.సుశ్రిత 94.44, బి.ప్రణీత 93.78, ఇ.లీలాస్మైలీ 92.21, డి.హర్షనందిని 91.21, కె.దేవవల్లి 86.76 పర్సంటైల్‌లతో మెడికల్ సీట్లు సొంతం చేసుకున్నారన్నారు. అనంతరం డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి, రోషిణి, ఈశ్వర్‌లు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నీట్ అకడమిక్ హెడ్ రఘుపతినాయుడు, అడకమిక్ అడ్వైజర్ నరసయ్యనాయుడు, ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	119
స్కిన్ చికెన్	214
స్కిన్‌లెస్	238

కోడిగుడ్ల ధర (100): 515

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.9600
వెండి కిలో ధర	రూ. 109300
వెండి ఒక గ్రాము	రూ.112.30

రేపు ఆచారస్తులు, గ్రామపెద్దలతో సమావేశం

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కందుకూరు గ్రామదేవత అంకమ్మ తిరుణాళ్ల, పాత విగ్రహాల విషయంపై చర్చించేందుకు ఈనెల 16న ఉదయం 10 గంటలకు దేవర ఇల్లు పెద్దలు, ఆచారస్తులు, సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త దివి లింగయ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో అందరూ తప్పకుండా పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

న్యూస్ బాక్స్

ఇళ్లు నిర్మించుకోకుంటే ప్లాట్లు ఉండవు

కావలి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు కేటాయించిన ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకోకపోతే ప్లాట్లు కాపాడుకోవటం కష్టమేనని దివ్యాంగుల కాలనీ అధ్యక్షుడు మండవ వెంకట్రావు తెలిపారు. పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీ ప్రాంతంలోని దివ్యాంగుల కాలనీలో శనివారం కాలనీ వాసులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్లాట్లను కాపాడుకునే విషయంపై చర్చించారు. ప్లాట్లను పొందిన వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని తెలిపారు. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాలనీలో సకలాంగులు అక్రమంగా జొరబడి ప్లాట్లు ఆక్రమించుకున్న వారిని ఎమ్మెల్యే, అధికారుల సహకారంతో బయటకు పంపేందుకు అందరం ఐకమత్యంగా పోరాడాలని చెప్పారు. ఈ సమావేశంలో కాలనీ వాసులు సోమయ్య, బాష, బాజీ, మస్తానమ్మ, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరు పశువైద్యాధికారిగా డాక్టరు శ్రీకాంత్

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోవూరు పశువైద్యాధికారిగా డాక్టరు శ్రీకాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం కోవూరు పశువైద్యాధికారిగా సేవలందించిన డాక్టరు ఎస్.సుధాకర్ శనివారం మాచవరం పశువైద్యశాలలో వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

మాలకొండయ్య మృతికి సీఐటీయూ నేతల నివాళి

ఉలవపాడు, జూన్ 14(ఆంధ్రజ్యోతి) : సీఐటీయూ నాయకుడు, పీటీపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కరేడు ర్యాంప్ మాజీ అధ్యక్షుడు చిలకపాటి మాలకొండయ్య(76) శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన సీఐటీయూ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ రాష్ట్ర కార్యదర్శి వై.సిద్ధయ్య, నాయకులు జీవీబీ కుమార్, చిమటా శ్రీనివాసరావు, చిలకా శ్రీనివాసులు, పీటీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం, ఆనందం

● ఆర్టీవో టీవీ నాగలక్ష్మి

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రతి రోజు యోగా చేస్తే ఆరోగ్యంగా, ఆనందంగా జీవించవచ్చునని కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారిణి టీవీ నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రీ ఇంటర్నేషనల్ యోగా డే వేడుకల్లో సిబ్బందితో పాటు పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలు హాజరుకాగా వారందరితో ఆమె యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ చెన్నూరి రాంబాబు, డాక్టరు టీ. మల్లికార్జునరావు, చక్కా వెంకటకేశవరావు, ఎల్ఐసీ డీవో శశిధర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● **కావలిరూరల్ :** యోగాతో ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. కావలి మండలంలోని అన్ని సచివాలయాల వద్ద మాక్ యోగా కార్యక్రమం నిర్వహించారు. అన్నగారిపాలెంలో జరిగిన యోగా శిక్షణ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ సమద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో యోగా ప్రాక్టీసు చేయిస్తున్న ఆర్టీవో టీవీ నాగలక్ష్మి, తదితరులు

● **అల్లూరు :** అల్లూరు నగర పంచాయతీలోని పలుప్రాంతాల్లో ప్రజలకు యోగా శిక్షణ నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ ఉమమహేశ్వరరావు పాల్గొని యోగాంధ్ర విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

● **లింగసముద్రం :** స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, శ్రామికులు, రైతులతో కలిసి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ యోగాసనాలను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని చెప్పారు.

● **వలేటివారిపాలెం :** మండలంలోని పోలినేనిపాలెం, పోకూరు, నూకవరం, నేకునాంపురం, లింగపాలెం, శాఖవరం, అంకభూపాలపురం, పోలినేనిచెరువు, బడేవారిపాలెం, చుండి, అమ్మపాలెం, వలేటివారిపాలెం, అయ్యవారిపల్లె గ్రామాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్రదేవ్ పాల్గొన్నారు.

● **బిట్రగుంట :** బోగోలు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, యోగా గురువు అరుణకుమారి, తహసీల్దారు సురేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దారు భరత్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, బోగోలు ఇంచార్జి ఎం.వెంకయ్య, పీఆర్ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం నవీన్, సీనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్, కృష్ణారెడ్డి

చిత్రపటాలకు పాలభిషేకం



చంద్రబాబునాయుడు, లోకేష్, కృష్ణారెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేస్తున్న తల్లులు

కావలిటౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి) : తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలో నగదు జమ అయిన సంతోషంలో 20వ వార్డులో టీడీపీ నాయకులు తిరువీధి ప్రసాద్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి లోకేష్, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి చిత్రపటాలకు తల్లులు పాలాభిషేకం చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ గతంలో అమ్మఒడి పేరుతో ఇంటికి ఒక్క బిడ్డకు మాత్రమే నగదు వేశారని, నేడు కూటమి ప్రభుత్వంలో ఒక ఇంటిలో ఎంతమంది బిడ్డలు ఉన్నా అందరికీ నగదు జమ చేయడం చారిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

అత్తోట వెంకటరమేష్ S/o. సుబ్బయ్య, నలదలపూర్ గ్రామం, వలేటివారిపాలెం (మం), ప్రకాశం జిల్లాకు చెందిన నేను, నాకు సంబంధించిన, కావలి సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని 24 సెంట్లు భూమికి సంబంధించిన దస్తావేజు నెం.6543/2011 కలిగిన డాక్యుమెంట్‌ను తేది.02-06-2025న కావలిలో మేము నివాసం ఉంటున్న వాయినందన ప్రెస్ రోడ్ నుండి BPS సెంటర్‌కు తీసుకోని వెళుతుండగా దారిలో పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల తెలియజేయగలరు ఇవ్వగలరు.

ఇట్లు...అత్తోట వెంకట రమేష్
S/o సుబ్బయ్య, Cell: 87900 01777

అంగన్‌వాడీలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి

● అంగన్‌వాడీ వర్కర్ అండ్ వెల్ఫేర్స్ యూనియన్ నాయకురాలు సుబ్బరావమ్మ

గుడ్లూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలు అంగన్‌వాడీ వర్కర్లకు వర్తింపజేయాలని సీఐటియూ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారసాల సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చేవూరుకు వచ్చిన ఆమె స్థానిక ప్రజాసంఘాల నాయకులతో సమవేశం నిర్వహించి మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో పనిచేసే వర్కర్లకు రూ.11,500, ఆయాలకు రూ.7000 మాత్రమే వేతనం ఇస్తున్నారని, ఈ క్రమంలో వీరు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేసి ప్రభుత్వ పథకాలు నిలిపివేయడం తగదన్నారు. తక్షణం తల్లికి వందనం పథకం వారికి వర్తింపచేయాలని కోరారు. దీనికోసం సీఐటీయూ, దాని అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, ప్రజాసంఘాల నాయకులు దామా కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఇరువూరి బ్రహ్మయ్య, ధన్యాసి పిచ్చయ్య, నూతలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కారసాల సుబ్బరావమ్మ

సాయిమందిరంలో గాయత్రీ హోమం

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోపాడులోని సాయిమందిరంలో శనివారం గాయత్రీ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గురు రామ్‌రతన్‌జీ సమాధి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన హోమంలో మోపాడు, చుట్టుపక్కల గ్రామాలతో పాటు కందుకూరు పట్టణం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

రక్తదాతలు దేవుళ్లతో సమానం : డీఎస్పీ

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రక్తదాతలు దేవుళ్లతో సమానమని డీఎస్పీ సీహెచ్‌వీ బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కందుకూరు సబ్‌డివిజన్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణ పోలీసుస్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించగా సీఐ కే. వెంకటేశ్వరరావుతోపాటు పోలీసు అధికారులు, సిబ్బంది, ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన యువకులు 61మంది రక్తదానం చేశారు. ఇప్పటికి 68సార్లు రక్తదానం చేసిన కె.రమేష్‌కు డీఎస్పీ ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శివనాగరాజు, మహేంద్రనాయక్, చిలకపాటి మధుబాబు, చక్కా కేశవ, గుర్రం చిన అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడితే బెదిరించడం దారుణం

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై గళమెత్తుతుంటే పోలీసులు బెదిరించడం శోచనీయమని ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నేతి మహేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇండోసోల్ కంపెనీ కోసం ఏటా మూడు పంటలు పండే కరేడు పరిధిలోని భూములను సేకరించటాన్ని, చేవూరు, రావూరు గ్రామాల పరిధిలో భూసేకరణ లోపాలపై మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, కొరివి వినయ్‌కుమార్‌లతో కలిసి రైతులతో మాట్లాడినందుకు ఉలవపాడు ఎస్ఐ అంకమ్మరావు ఫోన్‌చేసి బెదిరించారని తెలిపారు. అధికారులు రాజకీయపార్టీల జెండామోసే పరిస్థితికి వస్తే అంతేస్థాయిలో ప్రశ్నిస్తామని పేర్కొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సత్కారం

వలేటివారిపాలెం. జూన్ 14(ఆంధ్రజ్యోతి): మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు బదిలీ కావడంతో ఆలయ సిబ్బంది శనివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈయన ఇటీవల జరిగిన జనరల్ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా అడిగొప్పల శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారు దేవస్థానం ఆలయ అధికారిగా బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



మాలకొండలో సీనియర్ అసిస్టెంట్‌ను పూలమాల శాలువాతో సత్కరించిన ఆలయ సిబ్బంది

వైభవంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఉదయగిరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం సీతారాముల కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదికపై ఉంచి వేదమంత్రోచ్చరణాల నడుమ కల్యాణతంతును శాస్త్రోక్తంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పొన్నమాను గ్రామోత్సవం

సంగం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారెడ్డిపాళెంలోని సీతా లక్ష్మణ సమేత ఆత్మారామస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి పొన్నమాను గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ఆత్మారాముడి ఉత్సవ విగ్రహాన్ని పొన్నమాను వద్ద ఉంచి శ్రీకృష్ణుడి వేషధారణలో అలంకరించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పూజారి వేదగిరి సత్యనారాయణచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

పెళ్లికానుక అందజేత

సీతారామపురం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డిపల్లి రామయ్య కుమార్తె స్వప్న వివాహం సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయలు, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ భోగినేని కాశీరావు పెళ్లి ఖర్చులకు 5 వేల రూపాయల పెళ్లి కానుకను స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ భోగినేని సులోచనమ్మ, భోగినేని కాశిరత్తయ్య, టిడిపి మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, మాజీ జెడ్పిటిసి కలివెల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



వరికుంటపాడులో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగూర్‌వలి మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడంతో దీర్ఘకాలిక వ్యాధులను సైతం దూరం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యోగా సాధన చేయించారు. కార్యక్రమంలో హెల్త్, వెల్ఫేర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, షంషీర్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● **ఏఎస్ పేట:** మండలంలోని కావలి ఎడవల్లిలో శనివారం తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షుడు ఏలూరి మాల్యాద్రినాయుడు ఆధ్వర్యంలో యోగా డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, సచివాలయ సిబ్బందితో యోగాసనాలు చేయించారు.

● **సంగం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షాలెట్ ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. యోగాసనాలపై సాధన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా సాధన వల్ల మానసిక, శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని, అంతేకాకుండా ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరసయ్య, కార్యాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

● **ఉదయగిరి :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని 12 సచివాలయాల పరిధిలో గుర్తించిన 111 ప్రదేశాల్లో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, స్థానికులు యోగాసనాలు చేశారు. యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **వింజమూరు :** మండలంలోని నల్లగొండ గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో శనివారం గ్రామస్థులకు యోగాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించగా ఆలయ ఈఓ శాంతయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● **సీతారామపురం:** యోగాతో ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మార్వో కృష్ణారెడ్డి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవిల ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మండల అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానికులు యోగాసనాలు వేశారు.

పథకాల అమలుపై హర్షం

ఉదయగిరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు శ్రీకారం చుట్టడం హర్షణీయమని ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తల్లికి వందనంలో భాగంగా కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ. 13 వేలు చొప్పున నగదు వేయడం పేద పిల్లల విద్యాభివృద్ధికి చేయూతనిచ్చినట్లయ్యిందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుండడం శుభ పరిణా మమన్నారు.

● **సీతారామపురం:** విద్యార్థుల భవిష్యత్తుకు తల్లికి వందనం పథకం బంగారు బాట అని మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో మండల క్లస్టర్ ఇన్ చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తల్లికి వందనం గొప్ప పథకం అని హర్షం వ్యక్తం చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది

ఆత్మకూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం, ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది స్థానిక జిల్లా వైద్యశాల నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రక్తదానం చేయండి.. ప్రాణాన్ని కాపాడండి అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు రమణ, సుపనంద, కవిత, సుస్మిత పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం 95 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా 38.355 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. పెన్నా డెల్టాకు 3,850, ఉత్తర కాలువకు 375, దక్షిణ కాలువకు 350 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

రేషన్ దుకాణం ప్రారంభం



రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న జనసేన నేత సయ్యద్ అక్బర్ బాషా

ఏఎస్ పేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అనుమసముద్రం గ్రామంలో శనివారం రేషన్ దుకాణం పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషా పాల్గొని పలువురికి సరుకులు పంపిణీ చేశారు. కార్డుదారులు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకోవచ్చని, దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దే సరుకులు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ షేక్ షేరజ్ జాస్మిన్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కోటేశ్వరస్వామికి అశ్వవాహన సేవ

సంగం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దువ్వూరులో ఉన్న కోటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి అశ్వవాహన సేవ, అలకలతోపు కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈసందర్భంగా అశ్వ వాహనంపై కోటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవానికి భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థినికి ఆర్థిక సాయం

ఆత్మకూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని కె జ్ఞానసిరికి శనివారం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ రూ.20వేల చెక్కును అందజేశారు. కె జ్ఞానసిరి ఎస్‌సీఈ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ ఆమె తండ్రి అశోక్‌కు చెక్కును అందజేశారు.

నందిగుంటలో చోరీ

వింజమూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నందిగుంట గ్రామంలో ఓ ఇంట్లో శుక్రవారం చోరీ జరిగింది. 15 సవర్ల బంగారం, రూ. 50వేలు నగదు దొంగలు అపహరించినట్లు ఇంటి యజమాని వరలక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్లూస్ టీంతో పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బిజినెస్ ప్లస్

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు ● ఆదివారం 15 జూన్ 2025

మోతీలాల్ ఓస్వాల్ బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్

మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ (ఎంఓఎంఎఫ్).. బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్‌ను తీసుకువచ్చింది. ఇది ఓపెన్ ఎండెడ్ ఫండ్. దీని బీఎస్ఈ 1000 టీఆర్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్‌గా ఉండనుంది. ఈ ఇండెక్స్ ఫండ్‌లో లార్జ్, మిడ్, స్మాల్, మైక్రోక్యాప్ విభాగాలకు చెందిన కంపెనీలున్నాయి. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.500. సిప్ రూపంలో కూడా ఇన్వెస్ట్ చేయవచ్చు. ముగింపు తేదీ ఈ నెల 19.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

15వ తేదీ			
హైదరాబాద్	540	విజయవాడ	515
వరంగల్	542	గోదావరి	500
చిత్తూరు	613	విశాఖపట్నం	550
		డజను గుడ్లు రూ. 78	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	97	విజయవాడ	100
వరంగల్	97	గుంటూరు	103
కరీంనగర్	97	ఒంగోలు	103
మహబూబ్‌నగర్	97	చిత్తూరు	94
కర్నూలు	97	నెల్లూరు	99
విశాఖపట్నం	90	అనంతపురం	99
గోదావరి	100		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,01,680 ▲	93,200 ▲	1,20,000 ▲
విజయవాడ	1,00,300 ▲	97,500 ▲	1,10,000 ▲
విశాఖపట్నం	1,01,400 ▼	93,200 ▲	1,20,000 ▲
రాజమండ్రి	1,01,670 ▲	93,200 ▲	1,09,400 ▲
ప్రొద్దుటూరు	98,100 ▼	90,250 ▼	1,05,000 ▲
ముంబై	99,060 ▲	90,740 ▲	1,06,170 ▲

లవ్ యూ నాన్న

నేడు ఫాదర్స్ డే. ఈ సందర్భంగా మీ తండ్రికి ఏదైనా బహుమతి ఇవ్వాలనుకుంటున్నారా..? చిన్న పిల్లలిచ్చే చిరు కానుకైనా నాన్నకు కలిగే సంతోషం చెప్పలేనంత. టీనేజీలో ఉంటే.. డాడీ ఇచ్చే పాకెట్ మనీతో గిఫ్ట్ కొని ఆయన్ని సంబుర పెట్టవచ్చు. ఇప్పటికే ప్రయోజకులై, సంపాదిస్తుంటే మాత్రం కాస్త భిన్నంగా ఆలోచించండి. మీ జీవితానికి సుస్థిర బాట వేసిన నాన్న భవిష్యత్‌కు ఆర్థిక భరోసా కల్పించే కానుక అందించడం మేలు.



Happy Father's Day

ఆరోగ్య బీమా

వయసుతో పాటు ఆరోగ్య సమస్యలూ పెరగడం సాధారణం. కానీ, ఈ రోజుల్లో వైద్యం చాలా ఖరీదైపోయింది. దేశంలో వైద్య ఖర్చులు ఏటా 14 శాతం చొప్పున పెరుగుతున్నాయని ఓ సర్వే వెల్లడించింది. ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా మీ నాన్న ఆరోగ్యానికి బీమాతో ధీమా కల్పించండి. మీ నాన్న పేరిట హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కొనుగోలు చేయడం మేలు. మీ తండ్రి గారికి ఇప్పటికే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలుంటే వాటికీ బీమా కవరేజీ లభించేలా పాలసీ తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ మీ తండ్రి వయసు 50-60 ఏళ్లు పైబడితే, క్యాన్సర్, గుండెపోటు వంటి తీవ్ర అనారోగ్యాల ఖర్చులకూ కవరేజీ కల్పించే క్రిటికల్ ఇల్‌నెస్ పాలసీని తీసుకోవడం మంచిది.

రిటైర్మెంట్ ప్లాన్

మీ నాన్నకు రిటైర్మెంట్ ప్లాన్ బహుమతిగా ఇవ్వండి. లేదా ఆయన పేరిట యూనిట్ లింక్డ్ పెన్షన్ ప్లాన్ (యూఎల్‌పీపీ)లో ఇన్వెస్ట్ చేయొచ్చు. సాధారణంగా ఈ పథకాలు ఈక్విటీలతో పాటు రుణపత్రాల్లోనూ పెట్టుబడులు పెడుతుంటాయి. కాబట్టి, దీర్ఘకాలంలో మంచి ప్రతిఫలాలు లభించే అవకాశం ఉంటుంది. ఈ పాలసీ గడువు ముగిశాక, పోగైన కార్పస్‌లో 60 శాతం వెనక్కి తీసుకొని, మిగతా సొమ్ముతో నెలవారీ పెన్షన్ లభించేలా ప్లాన్ చేయండి. తద్వారా మలి వయసులో మీ నాన్నకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించండి. అంతేకాదు, మన సగటు ఆయుష్షు 80 ఏళ్లకు పెరిగింది. కాబట్టి, రిటైర్మెంట్ తర్వాత 20-30 ఏళ్ల వరకు మీ నాన్నకు ప్రతినెలా ఖర్చులకు సరిపడా సొమ్ము చేతికందేలా దీర్ఘకాలిక వ్యూహంతో పెట్టుబడులు పెట్టండి.

పొదుపు పథకాలు

మీ తండ్రి పేరిట కొంత సొమ్మును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయవచ్చు. ఒకవేళ సీనియర్ సిటిజన్ అయితే, అధిక వడ్డీ చెల్లించే పొదుపు పథకాలు చాలా అందుబాటులో ఉన్నాయి. బ్యాంకులు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ వీరి కోసం ప్రత్యేక పథకాలను ఆఫర్ చేస్తున్నాయి. లేదంటే, ఏదైనా మ్యూచువల్ ఫండ్ స్కీమ్ లోనూ పెట్టుబడులు పెట్టవచ్చు. క్రమానుగత పెట్టుబడి పథకాలు (సిప్) కూడా మంచి ప్రత్యామ్నాయం.

షేర్లు, సెక్యూరిటీలు

భవిష్యత్‌లో మంచి ప్రతిఫలాలు అందించేందుకు అవకాశాలున్న కంపెనీల షేర్లను కానుకగా ఇవ్వండి. ప్రభుత్వ సెక్యూరిటీల్లోనూ పెట్టుబడులు పెట్టవచ్చు. కొంత రిస్క్ తీసుకోగలిగితే, మంచి రేటింగ్ కలిగిన కార్పొరేట్ బాండ్లలోనూ ఇన్వెస్ట్ చేయొచ్చు.

యాడ్ ఆన్ కార్డ్

మీ క్రెడిట్ కార్డుపై యాడ్ ఆన్ కార్డు తీసుకోగలిగే వెసులుబాటు ఉంటే.. దాన్ని మీ నాన్నకు గిఫ్ట్‌గా ఇవ్వవచ్చు. తద్వారా చిన్న మొత్తాల్లో ఖర్చుల కోసం వారు ఆ కార్డును ఉపయోగించుకునే వీలుంటుంది.

గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారా..!

ఇదీ GST



రాంబాబు గొండాల

దేశ ఆర్థికాభివృద్ధిలో రవాణా రంగం పాత్ర ఎంతో కీలకం. ముఖ్యంగా వస్తు రవాణా సేవలు (ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్) సరిగా లేకుంటే ఏ ప్రాంతంలో కూడా పారిశ్రామికాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి జరగదు. ఒక ఫ్యాక్టరీకి ముడి సరుకు కావాలన్నా, తయారైన వస్తువులు బయటకు పోవాలన్నా, ఒక వ్యాపారి సరుకు కొనుగోలు చేయాలన్నా, అమ్మాలన్నా లేదా ఒక రైతు పండించిన పంటను అమ్ముకోవాలన్నా రవాణా సౌకర్యం లేకుంటే ఏదీ జరగదు. ఇంత ముఖ్య పాత్ర పోషిస్తున్న 'గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్'కు సంబంధించి జీఎస్‌టీ విధివిధానాలు, పన్ను రేటు వివరాలు మీ కోసం. ఇంతకు ముందు సర్వీస్ ట్యాక్స్‌లో కానీ ఇప్పుడు జీఎస్‌టీలో కానీ వస్తు రవాణాకు సంబంధించి 'గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ' అనే ఒక సర్వీస్ ప్రవేశపెట్టడం జరిగింది. దీనినే జీటీఏ అని అంటారు. జీఎస్‌టీలో గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ మీద విధించే పన్ను ఈ జీటీఏకు సంబంధించి ఉంటుంది. మరి జీటీఏ అంటే ఏమిటి? వస్తు రవాణా చేసే ప్రతి వాహనం జీటీఏ కిందకు వస్తుందా?

జీఎస్‌టీ పరిభాషలో చెప్పాలంటే రోడ్డు ద్వారా వస్తు రవాణా చేస్తూ కన్‌సైన్‌మెంట్ నోట్ లాంటివి ఇచ్చే వ్యక్తి లేదా సంస్థను గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ అంటారు. మరి కన్‌సైన్‌మెంట్ నోట్ అంటే ఏమిటి? దీనికి అటుఇటుగా నిర్వచించినప్పటికీ ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన వ్యక్తి తన వాహనంలో రవాణా చేసే వస్తువులకు సంబంధించి ఇచ్చే రసీదు. ఇందులో వస్తువులు పంపే వ్యక్తి, స్వీకరించే వ్యక్తి, రవాణా అవుతున్న వస్తువుల వివరాలతో పాటుగా సరుకు ఎక్కడి నుంచి బయలుదేరుతుంది, ఎక్కడకు రవాణా అవుతుందనే వివరాలు ఇందులో ఉంటాయి. కన్‌సైన్‌మెంట్ నోట్‌కు ఎందుకు అంత ప్రాముఖ్యత ఉందంటే ఎప్పుడైతే ట్రాన్స్‌పోర్టర్ కన్‌సైన్‌మెంట్ నోట్ ఇస్తాడో.. ఆ వస్తువులకు సంబంధించిన పూర్తి బాధ్యత వస్తు విక్రయదారుని నుంచి ట్రాన్స్‌పోర్టర్‌కు బదిలీ అవుతుంది. ఆయా వస్తువులు గమ్యస్థానం చేరే వరకు వాటి సంరక్షణ బాధ్యత అతనిదే. కాబట్టి ఏ వాహనదారుడైతే కన్‌సైన్‌మెంట్ నోట్ ఇస్తాడో అతను మాత్రమే జీటీఏ కింద పరిగణించబడతాడు. అతను మాత్రమే జీఎస్‌టీ పరిధిలోకి వస్తాడు. అంటే రోడ్డు మీద ఉండే చిన్న వాహనాలు, ఆటో సర్వీస్‌లు జీటీఏ పరిధిలోకి రావు. ఎందుకంటే ఇవి సాధారణంగా ఎలాంటి కన్‌సైన్‌మెంట్ నోట్ ఇవ్వవు.

మరి జీటీఏ కిందకు వచ్చే వ్యక్తి ఎంత పన్ను కట్టాలి? జీటీఏకి సంబంధించి రెండు రకాల పన్ను శ్లాబులు ఉన్నాయి. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వాడుకుంటే 12 శాతం లేకుంటే 5 శాతం చొప్పున పన్ను కట్టాల్సి ఉంటుంది.

అయితే జీటీఏ ఈ కింది కేటగిరిలోని వ్యక్తులకు సర్వీస్ అందజేస్తే సదరు సర్వీస్‌ను రివర్స్ చార్జ్ కింద పరిగణించి ఆయా సేవలు అందుకునే వ్యక్తులు 5 శాతం చొప్పున పన్ను కట్టాల్సి ఉంటుంది. అవేమిటంటే.. ఏదేనీ ఫ్యాక్టరీ, సొసైటీ, కో-ఆపరేటివ్ సొసైటీ, జీఎస్‌టీ కింద రిజిస్టర్ అయిన వ్యక్తులు, బాడీ కార్పొరేట్, పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్, క్యాజువల్ ట్యాక్సబుల్ పర్సన్ మొదలైనవి. అంటే, ఎప్పుడైతే ఒక జీటీఏ పైన తెలిపిన కేటగిరీలోని వ్యక్తులకు లేదా సంస్థలకు సరుకు రవాణా చేస్తేంటే.. ఆయా వ్యక్తులు లేదా సంస్థలు రివర్స్ చార్జ్ మెకానిజం (ఆర్‌సీఎం) కింద 5 శాతం పన్ను చెల్లించాలి. ఇలాంటి సందర్భంలో జీటీఏకి ఐటీసీ పొందే అర్హత ఉండదు. అంటే వారు కొనే లారీల మీద లేదా ఇతర సర్వీసుల మీద ఐటీసీ పొందే అర్హత కోల్పోతారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తనంతట తానే ట్యాక్స్ కడుతూ ఐటీసీ పొందే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. కానీ పన్ను 12 శాతం చొప్పున కట్టాలి. అంటే ఒక జీటీఏ తనంత తానే ట్యాక్స్ కట్టాలంటే (ఫార్వర్డ్ ట్యాక్స్ మెకానిజం) కచ్చితంగా 12 శాతం చెల్లించాలి. ఒకసారి ఈ విధానాన్ని ఎంచుకుంటే ఆ ఆర్థిక సంవత్సరం మొత్తం అదే విధానంలో ఉండాలి.

అయితే 2022 జూలైలో దీనికి మళ్లీ సవరణ చేయటం జరిగింది. దీని ప్రకారం ఫార్వార్డ్ మెకానిజంలో రెండు రకాల ఆప్షన్స్ ఇవ్వటం జరిగింది. 5 శాతం, 12 శాతం అంటే జీటీఏ తనే ట్యాక్స్ కడుతూ ఐటీసీ పొందాలంటే 12 శాతం ఎంచుకోవాలి. ఒకవేళ 5 శాతం ఎంచుకుంటే ఐటీసికి అర్హత ఉండదు. ఇది ఏదీ కాకుండా సర్వీస్ పొందిన వ్యక్తి పన్ను కట్టాలంటే ఆర్‌సీఎం విధానాన్ని ఎంచుకోవాలి. అప్పుడు కూడా ఐటీసీ అర్హత ఉండదు. మరి ఏ విధానం ఎంచుకున్నాడో ఎలా తెలవాలంటే.. తదుపరి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తాను ఎంచుకునే విధానానికి సంబంధించి అనెగ్జర్-V ను మార్చి 15లోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. అంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో తాను ఏ పన్ను విధానాన్ని ఎంచుకుంటున్నది 2025 మార్చి 15లోపు తెలియజేయాలి. ముఖ్యంగా గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే ఒకసారి ఒక విధానాన్ని ఎంచుకుంటే ఆ ఆర్థిక సంవత్సరం మొత్తం అదే విధానంలో కొనసాగాలి.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

వ్యక్తిగత రుణం తీసుకుంటున్నారా!



ఈ నిబంధనలు తెలుసుకోండి..

ప్రస్తుత ప్రపంచంలో ఎక్కువ మంది అప్పుల అప్పారావులే. ఖర్చులు ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఎవరైనా అప్పులు చేయక తప్పదు. ఆరోగ్య బీమా లేకుండా ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు, ఇంటి రిపేర్లు, లేదా ఇతర అత్యవసర ఖర్చుల కోసం అప్పులు చేయక తప్పదు. ఈ రోజుల్లో చేబదులు ఇచ్చే వాళ్లు తక్కువ. అప్పుడు వ్యక్తిగత రుణాలే గతి.

బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) నుంచి వ్యక్తిగత (పర్సనల్) రుణాలు తీసుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. కొద్దిగా రిస్క్ ఉన్నా వడ్డీ రేటు కొద్దిగా ఎక్కువగా ఉండడంతో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు కూడా ఈ రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంకు రుణాల్లో దాదాపు 36 శాతం ఈ రుణాలే. దీన్ని బట్టి బ్యాంకులు కూడా ఈ రుణాలపై ఎంత ఆసక్తితో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే కొన్ని అర్హతలకు లోబడి మాత్రమే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ రుణాలు ఇస్తాయి. ఆ అర్హతలు ఏమిటో తెలుసుకుందాం.

రుణ అర్హతలు: వ్యక్తిగత రుణాల మంజూరుకు ప్రతి బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీ కొన్ని నిబంధనలు పాటిస్తుంది. ఈ అర్హతలు ఆయా సంస్థలను బట్టి వేరు వేరుగా ఉంటాయి. అయితే అన్ని సంస్థలు రుణం తీసుకునే వ్యక్తి కనీస ఆదాయం, క్రెడిట్ స్కోరు, వయసు, చేస్తున్న ఉద్యోగం, తీసుకునే రుణాన్ని ఎంత కాలంలో చెల్లిస్తాడు? అనే విషయాలను తప్పనిసరిగా చూస్తాయి. పై విషయాల ఆదారంగా వ్యక్తిగత రుణం తీసుకున్న వ్యక్తికి ఎంత రుణం మంజూరు చేయవచ్చు? ఆ రుణం తీసుకున్న వ్యక్తి ఆ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించగలడా? లేదా? అనే అంశంపై బ్యాంకులు ఒక అవగాహనకు వస్తాయి. ప్రస్తుతం చాలా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ రుణాల మంజూరు ప్రక్రియను ఆన్‌లైన్ చేశాయి. ఆయా బ్యాంకుల వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ కేవైసీ వివరాలు, కావాల్సిన ఈఎంఐ ప్లాన్ ఎంటర్ చేస్తే వ్యక్తిగత రుణ మంజూరుకు మీకు అర్హత ఉన్నదీ, లేనిదీ బ్యాంకులు వీలైనంత త్వరగా తెలియజేస్తాయి. ఈ రుణాల కనీస వడ్డీ 10.5 శాతం నుంచి ప్రారంభమవుతుంది.

ప్రధాన అర్హతలు

- 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి
- కనీస క్రెడిట్ స్కోర్ 700 పైన ఉండాలి
- ఉంటున్న నగరాన్ని బట్టి కనీస నెలవారీ ఆదాయం
- ఎన్నాళ్ల నుంచి ఆయా సంస్థల్లో పని చేస్తున్నారు
- స్వయం ఉపాధా లేక ఉద్యోగమా?
- ఇతర రుణాల చెల్లింపు భారమేమైనా ఉందా లేదా అనే అంశం

తెలుసుకోవడం ఎలా?

వ్యక్తిగత రుణాలకు మనకు అర్హత ఉందా? లేదా? అనే విషయం తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఇందుకు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అనేక ఫ్రీ టూల్స్ ఉన్నాయి. ఆ వెబ్‌సైట్లలోకి లాగిన్ అయి మీ వయసు, ఆదాయం, ఉద్యోగం, ఇప్పటికే ఉన్న అప్పుల వంటి వివరాలు నమోదు చేస్తే చాలు. మీరు ఎంత వ్యక్తిగత రుణానికి అర్హులో వెంటనే తెలిసిపోతుంది.

స్పోర్ట్స్

ఒలింపిక్ చాంపియన్‌కు ఆర్య జోడీ షాక్

వరల్డ్‌కప్‌లో స్వర్ణం కైవసం



మ్యూనిచ్: ఒలింపిక్ చాంపియన్‌కు షాకిచ్చిన భారత షూటింగ్ జోడీ ఆర్య బోర్స్-అర్జున్ బబుతా స్వర్ణాన్ని కైవసం చేసుకొంది. ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లో శనివారం జరిగిన 10 మీ ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్ స్వర్ణ పోరులో ఆర్య-అర్జున్ జంట 17-7తో చైనాకు చెందిన వరల్డ్ చాంపియన్ ద్వయం జిఫీ వాంగ్-లిహావో షెంగ్‌ను చిత్తు చేసింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో అర్జున్ (317.7 పాయింట్లు), ఆర్య (317.5)లు మొత్తం 635.2 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలవగా.. షెంగ్-వాంగ్ జంట 635.9 పాయింట్లతో అగ్రస్థానాన్ని సొంతం చేసుకొన్నారు.

రెండు దశలలో రంజీట్రోఫీ

దేశవాళీ టోర్నీలో మార్పులు

న్యూఢిల్లీ: ఈసారి రంజీ ట్రోఫీ (2025-26) అక్టోబరు 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు రెండు దశలలో జరగనుంది. ఈమేరకు శనివారం జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. అలాగే ఈ సీజన్ రంజీట్రోఫీలో మార్పులు కూడా చోటు చేసుకోనున్నాయి. వచ్చే సీజన్‌నుంచి ప్లేట్‌గ్రూపు నుంచి ఎలీట్‌కు ఒక్కోజట్టు మాత్రమే పదోన్నతి, రెలిగేషన్ అవనున్నాయి. రంజీ తొలి దశ అక్టోబరు 15 నుంచి నవంబరు 19 వరకు, రెండో దశ జనవరి 22 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు నిర్వహిస్తారు. నాకౌట్ ఫిబ్రవరి 6 నుంచి 28 వరకు జరుగుతుంది. దులీప్ ట్రోఫీని ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 15 వరకు నిర్వహిస్తారు. ఇరానీ కప్ అక్టోబరు ఒకటి నుంచి 5 వరకు జరుగుతుంది. ముస్తాక్ అలీ టోర్నీలో సూపర్ లీగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. అలాగే ప్లేట్ గ్రూప్‌నూ పునఃపవేశపెడుతున్నారు.

హైదరాబాద్, విశాఖలో కివీస్ మ్యాచ్‌లు!

వచ్చే ఏడాది జనవరిలో మూడు వన్డేలు, ఐదు టీ20లలో భారత్-న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. జనవరి 11 నుంచి 31 వరకు సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా జనవరి 11న జరిగే తొలి వన్డేకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్టు తెలిసింది. రెండో వన్డే రాజ్‌కోట్ (జనవరి 14), మూడో వన్డే ఇండోర్ (జనవరి 18), తొలి టీ 20 నాగ్‌పూర్ (జనవరి 21), రెండో టీ20 రాంచి (జనవరి 23), మూడో టీ20 గువాహటి (జనవరి 25), నాలుగో టీ 20 విశాఖపట్నం (జనవరి 28), ఐదో టీ20 తిరువనంతపురం (జనవరి 31)లో జరగనున్నట్టు సమాచారం.

ప్రణతికి కాంస్యం

ఆసియా జిమ్నాస్టిక్స్



న్యూఢిల్లీ: భారత్‌కు చెందిన ప్రణతి నాయక్ ఆసియా సీనియర్ మహిళల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్ వాల్ట్ విభాగంలో కాంస్యం సాధించింది. దక్షిణకొరియాలోని జెచియాన్‌లో శనివారం జరిగిన ఫైనల్లో 30 ఏళ్ల ప్రణతి 13.466 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానం దక్కించుకుంది. యిహాన్ ఝూంగ్ (చైనా, 13.650) స్వర్ణం, థీ క్విన్ (వియత్నాం, 13.583) రజతం నెగ్గారు. భారత్‌కే చెందిన ప్రొతిష్ఠ సమంత (13.016) నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ప్రదర్శనతో ఆసియా స్థాయి పోటీలలో 3 పతకాలు అందుకున్న భారత జిమ్నాస్ట్‌గా ప్రణతి రికార్డుకెక్కింది. దీంతో దీపా కర్మాకర్ (రెండు పతకాలు)ను అధిగమించింది. 2019, 2022 ఆసియా చాంపియన్‌షిప్స్‌లో ప్రణతి కాంస్యాలు నెగ్గింది.

ఢిల్లీ చెస్ విజేత అభిజిత్



న్యూఢిల్లీ: ఢిల్లీ ఓపెన్ చెస్ టైటిల్‌ను భారత జీఎం అభిజిత్ గుప్తా (8.5 పాయింట్లు) సొంతం చేసుకున్నాడు. 9వ రౌండ్‌లో మిహాయిల్ (బెలారస్)పై కీలక విజయం సాధించిన అభిజిత్.. ఇంటర్నేషనల్ మాస్టర్ ఆరోనిక్ ఘోష్‌తో చివరి రౌండ్‌ను డ్రా చేసుకున్నాడు. నికీ టెన్కో (బెలారస్) రెండో, భారత గ్రాండ్‌మాస్టర్ దీప్తాయన్ ఘోష్ మూడో స్థానంలో నిలిచారు.

'బన్నీ హాప్స్' క్యాచ్‌లు కుదరవు..

దుబాయ్: బౌండరీల దగ్గర పట్టే 'బన్నీ హాప్స్' క్యాచ్‌ల విషయంలో మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. క్యాచ్ విషయంలో ఫీల్డర్ నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటే మైదానంలో ఉన్నప్పుడే బంతిని పైకి విసిరి.. లైన్ దాటి తిరిగి లోనికి వచ్చే అందుకోవాల్సి ఉంటుంది. అంటే బౌండరీ బయట బంతిని పలుమార్లు ఎగర వేయడం కుదరదు. ఈనెల నుంచే కొత్త రూల్ ఐసీసీ ప్లేయింగ్ కండిషన్‌లో భాగం కానుండగా.. వచ్చే ఏడాది అక్టోబరు నుంచి ఎంసీసీ రూల్ ఆఫ్ లాలో అధికారికంగా చేరుస్తారు. మరోవైపు వన్డేల్లో రెండు కొత్తబంతుల నిబంధనల్లో మార్పు, కంకషన్ సబ్‌స్టిట్యూట్ ప్రొటోకాల్‌ను ఐసీసీ ఆమోదించింది.

సఫారీలు సాధించారు

27 ఏళ్ల తర్వాత తొలి ఐసీసీ టైటిల్ సొంతం

వరల్డ్ టెస్టు చాంపియన్‌గా దక్షిణాఫ్రికా

ఫైనల్లో ఆసీస్‌పై ఘన విజయం

ఏళ్లు కాదు.. దశాబ్దాలపాటు ఎదురుచూసిన తరుణమిది. తమ శక్తి యుక్తులన్నీ ధారపోసి పోరాడినా ఐసీసీ టోర్నీల్లో నిరాశగా వెనుదిరగడమే చూసిన దక్షిణాఫ్రికా ఇప్పుడు సగర్వంగా 'గద' ఎత్తుకుంది. ఒత్తిడికి చిత్తయ్యే జట్టంటూ.. చోకర్స్‌గా ముద్ర వేసి క్రీడాలోకం పరిహసించినా.. క్రికెట్ పుట్టినిల్లుగా భావించే లార్డ్స్‌లోనే 'ఇదిగో ఇదీ మా సత్తా' అంటూ వరల్డ్ టెస్టు చాంపియన్స్ హోదాలో పోడియంపై నిలిచింది. బలమైన ప్రత్యర్థి ఆసీస్ బౌలర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో విలవిల్లాడిన బ్యాటర్లు లక్ష్య ఛేదనలో మాత్రం తెగించి నిలబడ్డారు. శతక వీరుడు మార్‌క్రమ్‌తో పాటు చీలమండ గాయం ఇబ్బందిపెట్టినా గెలుపు కోసం కెప్టెన్ బవుమా క్రీజులో నిలిచిన తీరుకు వహ్వా.. అనాల్సిందే. దీంతో 27 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నీల్లో సఫారీలు విజేతలయ్యారు.



ప్రైజ్‌మనీ

దక్షిణాఫ్రికాకు - రూ. 31.05 కోట్లు

ఆస్ట్రేలియాకు - రూ. 18.63 కోట్లు

సంక్షిప్త స్కోర్లు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 212; **దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్:** 138 ఆలౌట్; **ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్:** 207 ఆలౌట్ (స్టార్క్ 58 నాటౌట్, క్యారీ 43, లబుషేన్ 22; ఎన్‌గిడి 3/38, రబాడ 4/59); **దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్:** 282/5 (మార్‌క్రమ్ 136, బవుమా 66; బెడింగమ్ 21; స్టార్క్ 3/66).

2 లార్డ్స్ మైదానంలో రెండో అత్యధిక ఛేదన (282)ను సాధించిన జట్టుగా సౌతాఫ్రికా. 1984లో ఇంగ్లండ్‌పై 342 పరుగుల ఛేదనతో విండీస్ టాప్‌లో ఉంది.

3 డబ్ల్యూటీసీలో వరుసగా మూడో సీజన్‌లోనూ కొత్త విజేత రావడం విశేషం. గతంలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా చాంపియన్స్‌గా నిలిచాయి.

దక్షిణాఫ్రికా ఆడిన ఐసీసీ ఫైనల్స్

టోర్నీ	ఏడాది	ప్రత్యర్థి
నాకౌట్ ట్రోఫీ	1998	విండీస్‌పై గెలుపు
మహిళల టీ20 వరల్డ్‌కప్	2023	ఆసీస్ చేతిలో ఓటమి
పురుషుల టీ20 వరల్డ్‌కప్	2024	భారత్ చేతిలో ఓటమి
మహిళల టీ20 వరల్డ్‌కప్	2024	కివీస్ చేతిలో ఓటమి
వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్	2025	ఆసీస్‌పై విజయం

లండన్: రెండేళ్ల పాటు అద్భుత విజయాలతో సాగిన దక్షిణాఫ్రికా ప్రయాణం.. ప్రతిష్ఠాత్మక వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడంతో ముగిసింది. శనివారం డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించిన బవుమా సేన ఐసీసీ టెస్టు గదను సగర్వంగా అందుకుంది. అలాగే ఈ జట్టుకిది వరుసగా ఎనిమిదో టెస్టు విజయం కాగా.. 1998లో నాకౌట్ ట్రోఫీ తర్వాత రెండో ఐసీసీ టోర్నీ విజయం కావడం విశేషం. అటు ఇప్పటికే పది ఐసీసీ టైటిళ్లను ఖాతాలో వేసుకున్న ఆసీస్ రెండోసారి డబ్ల్యూటీసీ టైటిల్‌పై ఆశలు పెట్టుకున్నా నిరాశే ఎదురైంది. 2010 (టీ20 వరల్డ్‌కప్) తర్వాత కంగారూలు ఓ ఐసీసీ టోర్నీ ఫైనల్లో ఓడడం ఇదే తొలిసారి. నాలుగో రోజు కేవలం విజయానికి 69 పరుగుల దూరంలో నిలిచిన సఫారీలు తమ రెండో ఇన్నింగ్స్‌లో 282/5 స్కోరు సాధించారు. మార్‌క్రమ్ (136), బవుమా (66) గెలుపులో కీలక పాత్ర పోషించారు. స్టార్క్‌కు మూడు వికెట్లు దక్కాయి. అంతకుముందు ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 212, సౌతాఫ్రికా 138 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులు సాధించిన ఆసీస్ ప్రత్యర్థి ముందు 282 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. **ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా మార్‌క్రమ్** నిలిచాడు.

4 ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో ఆసీస్ ఓడడం ఇది నాలుగోసారి.

తొలి సెషన్‌లోనే..: నాలుగో రోజు 213/2 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన సౌతాఫ్రికా గెలుపునకు మరో 69 పరుగులే చేయాల్సివుంది. ఆసీస్ బౌలర్లు సఫారీలపై ఒత్తిడి పెంచేందుకు స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బంతులు విసిరారు. వికెట్ల కోసం ఆసీస్ తమకున్న మూడు రివ్యూలను కూడా వాడేసుకుంది. కొత్త బంతిని సైతం తీసుకున్నా.. మొక్కవోని ఏకాగ్రతతో బ్యాటర్లు క్రీజులో నిలిచారు. తొలి సెషన్‌లో కేవలం మూడు బౌండరీలు మాత్రమే వచ్చాయి. అయితే మూడో ఓవర్‌లోనే కెప్టెన్ బవుమాను కమిన్స్ దెబ్బతీయడంతో మూడో వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ మార్‌క్రమ్ వారికి అడ్డుగా నిలిచాడు. స్టబ్స్ (8)తో కలిసి నాలుగో వికెట్‌కు 24.. బెడింగమ్ (21 నాటౌట్)తో కలిసి ఐదో వికెట్‌కు 35 పరుగులు జోడించాడు. గెలుపునకు మరో 6 పరుగుల దూరంలో అతడి 6 గంటల 23 నిమిషాల సుదీర్ఘ పోరాటానికి పేసర్ హాజెల్‌వుడ్ తెరదించాడు. మార్‌క్రమ్‌కు ఇరు జట్ల ఆటగాళ్లతో పాటు లార్డ్స్ ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లతో అభినందనలు తెలిపారు. చివరకు 84వ ఓవర్‌లో స్టార్క్ వైడ్ ఫుల్‌టాస్‌ను కవర్ పాయింట్ వైపు వెరెయిన్ (4 నాటౌట్) సింగిల్ తీయడంతో దక్షిణాఫ్రికా అంతులేని సంబరాల్లో మునిగింది.

సరికొత్త అధ్యాయం

ఎన్నాళ్ల నిరీక్షణ.. ఎన్నేళ్ల నిర్వేదన..! కీలక నాకౌట్ మ్యాచ్‌ల్లో ఓటములతో అభిమానుల కలలు కల్లలు కావడం.. జట్టు నైరాశ్యంలో మునిగిపోవడం. మొత్తంగా వెరసి 'అన్ లక్కీ' అనే ట్యాగ్‌ను సొంతం చేసుకొన్న జట్టు దక్షిణాఫ్రికా. చోకర్స్ (కీలక మ్యాచ్‌ల్లో ఒత్తిడికి చిత్తయ్యే జట్టు)గా ముద్ర వేసుకొన్న సఫారీలు ఇప్పుడు చాంపియన్లుగా నిలిచారు.

దిగ్గజాల వల్ల కానిది..: ఏబీ డివిల్లీర్స్, గ్రేమ్ స్మిత్, గ్యారీ కిర్‌స్టెన్, అలెన్ డొనాల్డ్, జాక్ కలిస్ లాంటి దిగ్గజ ఆటగాళ్లు జట్టు కోసం ఎంతో శ్రమించారు. వీరందరి కృషితో జట్టు మెరుగుపడినా.. ఐసీసీ ట్రోఫీ మాత్రం అందని ద్రాక్షే అయింది. ఎట్టకేలకు మార్‌క్రమ్, బవుమా అద్భుత పోరాటంతో సౌతాఫ్రికా క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు.



మార్‌క్రమ్

ఓటములను దిగమింగుకొని..: నాకౌట్స్‌లో నిరాశ.. సఫారీలకు 1992 నుంచి వెంటాడుతోంది. ఆ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తో సెమీస్ మ్యాచ్‌లో వరుణుడి రూపంలో షాక్ తగిలింది. 1999 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాతో సెమీస్ మ్యాచ్ టై కావడం అనేది ఎప్పటికీ గుండెల్లో ముల్లులాంటిదే. గతేడాది జూన్ 29న జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్ చేతిలో ఓడిన దక్షిణాఫ్రికా.. ఏడాది తిరిగే సరికి 'జూన్ 14'ను సువర్ణాక్షరాలతో లఖించదగ్గ రోజుగా మార్చుకొంది. కెరీర్ చివర్లో ఉన్న రబాడ.. ఫైనల్ మ్యాచ్‌లో కంగారూల పనిబట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన మార్‌క్రమ్.. భారీ శతకంతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. వీరిద్దరి పోరాట స్ఫూర్తితో సౌతాఫ్రికా అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

చికెన్ ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	119
స్కిన్ చికెన్	214
స్కిన్‌లెస్	238

కోడిగుడ్ల ధర (100): 515

బంగారం, వెండి ధరలు
బంగారం (22 క్యారెట్లు)
ఒక గ్రాము ధర రూ.9600
వెండి కిలో ధర రూ. 109300
వెండి ఒక గ్రాము రూ.112.30

డిజిటల్ గ్రంథాలయంగా మార్చండి

నెల్లూరు(హరనాథపురం), జూన్ 14(ఆంధ్రజ్యోతి) : నగరంలోని గుర్రం జాషువా గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయంగా మార్చాలని రాష్ట్ర పురపాలకశాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో భారత సేవా ఫౌండేషన్ వారు కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఖాసీం మాట్లాడుతూ పీ-4 విధానంలో ఈ గ్రంథాలయంలో నిరుద్యోగ యువత కోసం కంప్యూటర్ సైన్సు కోర్సులు ప్రవేశపెట్టాలని కోరారు. జాషువా గ్రంథాలయం వీధికి గుర్రం జాషువా స్ట్రీట్ అని నామకరణం చేయాలని ఆయన కోరారు.

వైసీపీ నేతలకు మతిపోయింది : నారాయణ



మంత్రి నారాయణకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత

నెల్లూరు(సిటీ), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఇచ్చిన మాట ప్రకారం, ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ తల్లికివందనం ద్వారా నగదు బదిలీ చూసి వైసీపీ నాయకులకు మతి పోయిందని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం కార్పొరేషన్ కార్యాల యంలో మెప్మా, సిటీప్లానింగ్, రెవెన్యూ విభాగాలతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ పనితీరును చేసి ప్రతిపక్ష పార్టీ నాయకులు షాక్‌కు గురయ్యారన్నారు వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో పసలేదని మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కొక్కటిగా నెరవేరుకుంటూ వస్తున్నా మని తె లిపారు. అనంతరం 160 మం ది రిసోర్స్ పర్సన్స్‌కు మెప్మా ద్వారా ట్యాబ్‌లను అందచేశారు. సిటీ ప్లానింగ్‌కు సంబంధించి 42 దరఖాస్తులు రాగా వాటిల్లో 14 పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ పాల్గొన్నారు. మంత్రి నారాయణకు ఒక్క రోజు ముందుగానే అధికారులంతా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ముందస్తు ప్రణాళికలతో రక్తం అవసరాలు తీర్చాలి

నెల్లూరు (వైద్యం) జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ ఆ సుపత్రుల్లో రోగులకు అవసరమైన ర క్తాన్ని అందుబాటులో ఉండేలా ముం దస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లని జిల్లా అదనపు వైద్యాధికారి డా క్టర్ ఖాదర్‌వలి వైద్య సిబ్బందిని ఆదే శించారు. శనివారం ప్రపంచ రక్తదా తల దినోత్సవం సందర్భంగా జీజీహె చ్‌లోని రక్తనిధి, నారాయణ ఆసుపత్రి, రెడ్‌క్రాస్ రక్తనిధిలో జరుగుతున్న రక్త దానాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వ రక్తనిధుల్లో అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రైవేట్ రక్తనిధులు సేకరించే రక్తంలో 30 శాతం ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధికి అందించాలని తెలిపారు. రక్తదానంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ప్రత్యేకించి యువత రక్తదానంపై ఆస క్తి కనబరిచేలా చూడాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో రక్తదానంపై అవగాహన కలిగించి, వారు రక్తదానం చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిధి ఓ వరం

నెల్లూరురూరల్, జూన్ 14,(ఆంధ్ర జ్యోతి) : మెరుగైన వైద్యం చేయిం చుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ప డుతున్న పేదలకు సీఎం సహాయనిధి ఓ వరమని నెల్లూరు రూరల్ ఎ మ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని 16 కుటుంబాలకు రూ. 14 లక్షల నగ దు చెక్కులను అందచేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని అనేక రోగాలను బ యట రాష్ట్రాల్లో మెరుగైన వైద్యం చేయించు కున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చే యూతనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నాయకులు భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

● నెల్లూరు (సాంస్కృతికం) : డివిజన్లలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే 24గంటల్లో పరిష్క రిస్తామని టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం 35వ డివిజన్ లేక్‌వ్యూకాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడారు బర్నబాస, షంషుద్దీన్, 34వ డివిజన్ అధ్యక్షుడు మస్తాన్, కార్యకర్తలు గుర్రపు శీను, గురవయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలతో మానసిక ఒత్తిడి దూరం

బుచ్చిరెడ్డిపాళెం, జూన్ 14(ఆంధ్ర జ్యోతి): యోగాసనాలతో ప్రతి ఒక్కరికీ మానసి ఒత్తిడి దూరమతుందని బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, నెల్లూరు ఆర్టీసీ రీజియన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేషరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రేబాల సచివాలయం, గోపాలకృష్ణయ్య స్కూల్లో వేర్వేరుగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖకు చెందిన వెంకటలక్ష్మి, రాజేంద్రకుమార్, తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నారాయణరెడ్డి, హౌసింగ్ ఏఈ పెంచలయ్య, దొడ్ల కోదండరామిరెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర

కోవూరు : నరసారావుపేట నుంచి తిరుమలకు కాలినడకన బయలుదేరిన వేంకటేశ్వరస్వామి భక్తు లు శనివారం కోవూరులోని వీరాంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. వారికి శ్రీవారి సేవా సంస్థ ప్రతినిధి, పాదయాత్ర బృందం వాట్స్‌ప్ యా ప్ నిర్వాహకుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి వారిని ఆహ్వానించి వసతులు కల్పించారు. నరసారావుకు చెందిన బొల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో 18 మంది బృందం కేవలం తిరుమలేశ్వరుడిపై భక్తితో తిరుమలకు బయలుదేరినట్లు తెలిపారు.



బ్రహ్మోత్సవాలకు ధర్మరాజులస్వామి ఆలయం ముస్తాబు



రంగులతో అలరారుతున్న అలివెట్టి మండపం, ఆలయంలో వేసిన చలువ పందిళ్లు


కృష్ణుడి విగ్రహానికి తుది మెరుగులు

నెల్లూరు (సాంస్కృతికం) జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని మూలాపేట శ్రీకృష్ణధర్మరాజులస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. మూడేళ్లకు ఒకసారి జరిగే బ్రహ్మోత్సవాలు 20 రోజులపాటు వైభవంగా జరుగుతాయి. మహాభారత కథ ఆధారంగా ఈ ఉత్సవాలు జ రుగుతాయి.ఇందుకుగాను ఆలయమంతా రంగులతో తీర్చిదిద్దారు. ఆలయం లోపలా, బయటా రంగవల్లులు తీర్చిదిద్దారు. అలాగే ఆలయంలో చలువ పందిళ్లు వేశారు. అలాగే మరుగుదొడ్లు, వాటర్ కూలర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను నారాయణ విద్యా సంస్థల జీఎం, తెలుగుదేశం నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. కాగా ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి జూలై 15 వరకు జరగనున్నాయి.

వారికి తల్లికి వందనం గొప్ప సమాధానం


బుచ్చిలోని దుర్గానగర్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చైర్‌పర్సన్ సుప్రజ, తదితరులు

బుచ్చిరెడ్డిపాళెం, జూన్ 14(ఆంధ్రజ్యోతి) : సూపర్ 6 పథకాలు ఎక్కడ అని ప్రశ్నించే వారికి సీఎం చంద్రబాబు శుక్రవారం విడుదల చేసిన తల్లికి వందనం పథకం గొప్ప సమాధానమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం బుచ్చిలోని 3వ వార్డు దుర్గానగర్‌లో రూ.6 లక్షల నుడా నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి బోరు, పైపులైన్లను ఆమె ప్రారంభించి తాగునీటి సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఎంఏవై 2.0 పథకంలో బుచ్చి నగర పంచాయతీలో ఒక్కో గృహానికి రూ.2.50 లక్షలతో 286 నూతన గృహాలు మంజూరైనట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్య నివారణకు నాగమాంబాపురంలో ఆటోనగర్ ఏర్పాటుకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా త్వరలోనే చదును చేయనున్నట్లు తెలిపారు. పీ4 విధానంతో బుచ్చిలో త్వరలో 62 గదులతో మార్కెట్ సముదాయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాగా తల్లుల ఖాతాలకు నగదు జమ కావడంతో పలువురు తల్లులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు ప్రత్యూష, వైష్ణవి, బుచ్చి అర్బన్, రూరల్ టీడీపీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వరం : ఎమ్మెల్యే

నెల్లూరు (హరనాథపురం) : తల్లికి వందనం విద్యార్థులకు వరమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఆమె నివాసంలో తల్లికి వందనం లబ్ధిదారులు, వారి పిల్లలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పిల్లలు విద్యకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తున్నదన్నారు.

● **కోవూరు :** ఎంత మంది సంతానముంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా నగదు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర్లురెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వెంకటాచలం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనుపూరు సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతానికి చెందిన సునీల్ పని నిమిత్తం మోటార్ బైక్‌పై వడ్లపూడికి వెళ్లి తిరిగి వస్తుండగా కనుపూరు సమీపంలో రోడ్డుపై గేదెలను తప్పించబోయి బైక్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈప్రమాదంలో సునీల్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి పనుల పరిశీలన

మనుబోలు : పిడూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో జలజాక్షి శనివారం పరిశీలించారు. పంట కాలువల్లో పూడికతీత పనుల వద్దకు వెళ్ళి మస్టర్ల ప్రకారం కూలీల సంఖ్య ఉందా అని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏపీవో రాజమ్మ, సాంకేతిక సహాయకులు గుర్రప్ప, క్షేత్ర సహాయకుడు పాల్గొన్నారు.

వృద్ధురాలి నేత్రదానం

విడవలూరు : కామాక్షినగర్‌కు చెందిన పోట్లపూడి సుబ్బరామయ్య(67) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా ఆయన నేత్రాలను కుటుంబసభ్యులు దానం చేశారు. మన సేవా సంస్థ నిర్వాహకులు దేవళ్ల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు మోడరన్ ఐ ఆసుపత్రి టెక్నీషియన్ నాగేశ్వరరావు మృతుడి నేత్రాలను సేకరించారు.

ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం

● ఎమ్మెల్యే సోమిరెడ్డి

పొదలకూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం నగదు అందించే బాధ్యత సచివాలయ అధికారులపై ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. అమ్మవారిపాలెం హరిజనవాడలో సీఎస్‌ఆర్ వారి సహకారంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, వెర్టెన్ గ్రూప్ ప్రైవేటు లిమిటెడ్ సీఈవో రమేష్ పలగిరితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్వేపల్లి ఇన్‌చార్జ్ బొబ్బేపల్లి సురేస్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, ఎంపీటీసీ కొమ్మి అరుణ, సర్పంచ్ అనంతనేని ఝాన్సీ, మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ, పట్టణాధ్యక్షుడు మల్లికార్జున నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఏఈగా శ్రీనివాసరావు

ముత్తుకూరు : ముత్తుకూరు పంచాయతీరాజ్ ఏఈగా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా కొడవలూరు మండలం నుంచి ము త్తుకూరుకి బదిలీ అయ్యారు. ఇప్పటివరకు పీఆర్ ఏఈగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ షోయబ్ కొనసాగారు.















తిరుపతి(నేరవిభాగం), జూన్ 14(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుదారులకు వచ్చే నెల నుంచి ఉచిత బియ్యంతోపాటు కందిపప్పు, చక్కెర, రాగులు, సజ్జలు, మిల్లెట్లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని రేషన్ షాపు డీలర్లకు ఆదేశాలు జారీ చేసింది.



జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన ఉమ్మడి జిల్లా విద్యార్థులు

నీట్‌లో మెరిశారు




కుటుంబీకులతో విశ్వక్ అగర్వాల్ - ఒ.ఆరుష్ లక్ష్మణ్








కుటుంబీకులతో ఆనందం పంచుకుంటున్న జ్ఞానీషారెడ్డి, యశ్వంత్, దేవేంద్రన్, మౌనిక, హరిత, గుణభూషణ్

తిరుతి(విద్య), జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్‌లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మే 4వ తేదీన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షకు దేశవ్యాప్తంగా 24 లక్షలమంది హాజరుకాగా జిల్లా నుంచి 4,333 మంది రాశారు. ఎన్‌టీఏ శుక్రవారం ఈ ఫలితాలను విడుదల చేసింది. జిల్లా విద్యార్థులు జనరల్, వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారు. తిరుపతికి చెందిన ఇంజినీర్ మహేష్, పద్మావతి దంపతుల కుమారుడు కుంచెపు విశ్వక్ అగర్వాల్ 573 మార్కులతో కేటగిరీ విభాగంలో 114, జనరల్లో 4,747 ర్యాంకు సాధించాడు. ప్రైవేట్ వైద్యులు డాక్టర్ కిరణ్, డాక్టర్ శైలజ కుమారుడు ఒ.ఆరుష్ లక్ష్మణ్ 337వ ర్యాంకు సాధించాడు. డాక్టర్ సతీష్ చంద్ర, డాక్టర్ పావని కుమార్తె చప్పిడి జ్ఞానీషారెడ్డి 607 మార్కులతో 582 కేటగిరీ ర్యాంకు, 934 జనరల్ ర్యాంకు సాధించాడు. డెంటల్ సర్జన్లు డాక్టర్ ఈశ్వర్, డాక్టర్ శాంతకుమారి కుమారుడు వి.యశ్వంత్ 1,024 కేటగిరీ ర్యాంకు సాధించారు. చిత్తూరుకు చెందిన రైతు వెంకటేశ్వర్లు, కమల దంపతుల కుమారుడు దేవేంద్రన్ 1,365 కేటగిరీ ర్యాంకు సాధించాడు. చంద్రగిరి హెడ్ పోస్టాఫీస్ పోస్టల్ అసిస్టెంట్ హేమంత్‌కుమార్, శ్రీలత కుమార్తె అలుగంటి మౌనిక 587 మార్కులతో కేటగిరీ విభాగంలో 1,393వ ర్యాంకు, 2,567 జనరల్ ర్యాంకు సాధించింది. ఫైదకూరుకు చెందిన ఉపాధ్యాయులు గంగులయ్య, చిన్నక్క దంపతుల కుమార్తె ఎన్.హరిత 2,121 ర్యాంకు సాధించింది. తిరుపతికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి విజయ్‌కుమార్, యామిని దంపతుల కుమారుడు జి.గుణభూషణ్ 2,460 కేటగిరీ ర్యాంకు సాధించాడు. తిరుపతికి చెందిన వ్యాపారి డి.గోపి, భార్గవిల కుమార్తె దాసరి కీర్తి 557 మార్కులతో కేటగిరీ విభాగంలో 3,831 ర్యాంకు సాధించింది. వీరందరూ తిరుపతిలోని నారాయణ, చైతన్య కళాశాలల్లో చదివారు.



→ ఆనందంలో కీర్తి

'తోతాపురి'కి మద్దతు ధర ఇవ్వాల్సిందే

● సిండికేటై రైతులను ఇబ్బంది పెడితే చర్యలు ● మంత్రి అచ్చెన్నాయుడు



పాకాల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో తోతాపురి టన్నుకు ప్రభుత్వం రూ.4వేలు చెల్లిస్తోందని, గుజ్జు పరిశ్రమలు, వ్యాపారులు రూ.8వేలు ఇవ్వాలని నిర్ణయించామని, దీన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. మండలంలోని దామలచెరువు మ్యాంగోనగర్‌లో శనివారం మామిడి రైతులు, వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. సాకులు చెప్పడం మానేసి తోతాపురి కొనుగోలు చేసి గుజ్జు పరిశ్రమలు ప్రాసెసింగ్ ప్రారంభించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడానికి పొగాకుకు రూ.350 కోట్లు, కోకోకు రూ.12కోట్లు, తోతాపురి మామిడికి రూ.167 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు డిమాండ్ ఉన్న టేబుల్ రకాలు పండించడానికి ముందుకు రావాలన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ ఎగుమతులపైనే ఆధారపడకుండా దేశీయంగా వినియోగం పెరిగేలా టీటీడీ అన్నదానంలో, అంగన్‌వాడీ, పాఠశాలల్లో మ్యాంగో జ్యూస్ ఇవ్వగలిగితే కొంత వరకు సమస్య పరిష్కారమవుతుందన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

21 నుంచి పాలిసెట్ వెబ్ కౌన్సెలింగ్

తిరుపతి(విద్య), జూన్ 14(ఆంధ్రజ్యోతి): పాలిసెట్ వెబ్ కౌన్సెలింగ్ ఈ నెల 21వ తేదీ నుంచి 28 వరకు తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరగనుందని కళాశాల ప్రిన్సిపాల్ వై.ద్వారకనాథరెడ్డి తెలిపారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు కౌన్సెలింగ్‌కు ర్యాంకుల వారీగా హాజరుకావాలని సూచించారు. జిల్లాలో స్థానిక ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌తోపాటు గూడూరు, సత్యవేడులోని హెల్ప్‌లైన్ సెంటర్లలో విద్యార్థులు ర్యాంకుల వారీగా హాజరై సర్టిఫికెట్లను వెరిఫై చేయించుకోవాలని తెలిపారు. హాజరయ్యే జనరల్ అభ్యర్థులు రూ.700, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ.240లు ప్రాసెసింగ్ రుసుం చెల్లించి రసీదును ప్రింట్ తీసుకోవాలని సూచించారు. రసీదుతోపాటు పాలిసెట్ హాల్‌టికెట్, ర్యాంక్ కార్డు, ఎస్సెస్సీ మార్కులలిస్టు ఒరిజినల్ లేదా ఇంటర్నెట్ కాపీ, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, 2025-26 ఆదాయ సర్టిఫికెట్, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఒరిజినల్‌తోపాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీ సెట్లతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుందని వివరించారు. పీడబ్ల్యుడీ, క్యాప్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ స్పెషల్ కేటగిరీ అభ్యర్థులు విజయవాడలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లోని హెల్ప్‌లైన్ సెంటర్లలోగాని, పాలిసెట్ కౌన్సెలింగ్ ఇన్‌చార్జిని (94925 26080) గాని సంప్రదించాలని తెలిపారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

రోడ్డు ప్రమాదంలో శ్రీసిటీ ఉద్యోగి దుర్మరణం


మురళి (ఫైల్‌ఫొటో)

సూళ్లూరుపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట డంపింగ్‌యార్డు సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీసిటీలోని హ్యావిల్స్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగి మానెల్లూరు మురళి(29) దుర్మరణం చెందాడు. పోలీసుల సమాచారం మేరకు... వరదయ్యపాలెం మండలం చిల మత్తూరుకు చెందిన మురళి శ్రీసిటీ హ్యావిల్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. మురళికి నాయుడుపేట మండలం మర్లపల్లికి చెందిన పూజితతో మూడు నెలల క్రితం వివాహమైంది. శనివారం విధులు ముగించుకుని మోటారు సైకిల్‌పై అత్తారింటికి బయలుదేరాడు. సూళ్లూరుపేటలో డంపింగ్ యార్డు వద్ద జాతీయ రహదారిపై అకస్మాత్తుగా కోడె దూడ అడ్డురావడంతో మోటారు సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో మురళి మోటారు సైకిల్‌పై నుంచి ఎగిరి రోడ్డుపై పడడంతో తలకు తీవ్రగాయమై రక్తస్రావం అయ్యింది. దూడ కూడా రోడ్డు పక్కన పడి మృతి చెందింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన క్షతగాత్రుడ్ని వెంటనే హైవే మొబైల్ వాహనంలో ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ తల్లికి వందనం


కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

సూళ్లూరుపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం పథకం కింద అర్హులందరి ఖాతాల్లో నగదు జమ చేశారని టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి అన్నారు. తల్లికి వందనం నగదు తల్లుల ఖాతాల్లో జమ కావడంతో శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం రోజే తల్లికి వందనం పథకం దిగ్విజయంగా అమలు చేయడం సంతోషకరమన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నింటిని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సతీష్ చంద్ర, చిట్టేటి పెరుమాల్, వేనాటి మహేష్‌రెడ్డి, నాపా మునిరాజా, బుజ్జిబాబు, మెస్ రమణయ్య, రమేష్ రెడ్డి, కామిరెడ్డి మురళీరెడ్డి, శివాజీ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం



బాలాయపల్లిలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

బాలాయపల్లి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామా గురుప్రసాద్ అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం ఆ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడారు. గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ కడుపులో ఉన్న బిడ్డ మొదలు పండు ముసలి వరకు ప్రజలందరికీ వర్తించేలా సంక్షేమ పథకాలను తీసుకువచ్చారన్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు డి.ప్రశాంతిరాజు, మండల అధ్యక్షుడు నీలకంఠం మురళి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రాజు, మండల ప్రధాన కార్యదర్శులు బండ్ల రాంబాబు, వప్పతొట్టి వెంకటేశ్వర్లు, గాడి శివ, బొలిగర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనంపై దుష్ప్రచారం తగదు

వెంకటగిరి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకంపై వైసీపీ దుష్ప్రచారం చేయడం సరికాదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాయంలో ఆయన మీడియాతో మట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇంట్లో ఒక బిడ్డకు మాత్రమే అమ్మఒడి పేరిట డబ్బులు వేసి మిగిలిన వారికి మొండిచేయ్యి చూపిందన్నారు. కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికి తల్లికి వందనం కింద రూ.13 వంతున నగదును నేరుగా తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నేరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంక్షందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పులికొల్లు రాజేశ్వరరావు, సీసీ నాయుడు, గల్లా శ్రీనివాసులు నాయుడు, రాఘురామిరెడ్డి, జీకేపల్లి బాబు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేట్


భువన కుమార్‌కు ధృవీకరణ పత్రం అందజేస్తున్న విజయకుమార్‌రెడ్డి

కోట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్న వంకాయలపాటి భువన కుమార్‌కు డాక్టరేట్ లభించింది. 'ఏపీవోఏ, ఎల్ఎస్‌పీఎం రెసిట్యూవల్ వీఆర్‌యూ ఆధారంగా ఎంబీటీఏ మ్యూజిక్ జనరేషన్ గుర్తింపును ఆర్టిమైజ్ చేయడం' అనే అంశంపై చెన్నైలోని నవనీత ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ కజిరవన్ ఆధ్వర్యంలో పరిశోధనలు చేసి హిందూస్థాన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సంస్థకు పంపారు. ఆ పరిశోధనలు ఉత్తమమైనవిగా ఎంపికవడంతో హిందూస్థాన్ సంస్థ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి ప్రసంశాపత్రం, ధృవీకరణ పత్రంతో భువనకుమార్‌ను అభినందించారు.

పూరిల్లు దగ్ధం

పెళ్లకూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జీలపాటూరు పంచాయతీ పరిధిలోని ఏపీఎస్ నగర్‌లో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో మునస్వామి రంజిత్‌కు చెందిన పూరిల్లు దగ్ధమైంది. స్టౌ మీద వంట చేస్తుండగా గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. గ్రామస్థులు మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంట్లో సామగ్రి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. సర్పంచు కందమూడి శివకుమార్, వీఆర్వో వంశీకృష్ణ వీఆర్ఏ కృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని కాలిపోయిన ఇంటిని పరిశీలించారు.

వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించిన ఎస్‌ఐ


రమణయ్య మృతదేహానికి పూలమాల వేస్తున్న ఎస్‌ఐ గోపి

బాలాయపల్లి, జూన్ 14(ఆంధ్రజ్యోతి) బాలాయపల్లి గ్రామానికి చెందిన కృష్ణపట్నం రమణయ్య(62) శని వారం స్థానిక చికెన్ దుకాణం సమీపంలోని రోడ్డు పక్కన విగత జీవిగా పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ గోపి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి రమణయ్య మృతి చెందినట్లు గుర్తించారు. బంధువులకు సమాచారం ఇవ్వగా ఎవరూ తమకు సంబంధం లేదని చెప్పారు. దీంతో ఎస్‌ఐ గోపి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి సత్యం నాయుడు అంత్యక్రియలు నిర్వహించారు.

రైలు కిందపడి వెండర్ మృతి

గూడూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్‌లో శనివారం రైలులో నుంచి దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి ఓ వెండర్ మృతి చెందాడు. జీఆర్ పోలీసుల వివరాల మేరకు... స్థానిక రాణిపేట ప్రాంతానికి చెందిన చందు(36) రైల్వేస్టేషన్‌లో తినుబండారాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తిరుపతి నుంచి పూరికి వెళుతున్న ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు తినుబండారాలు విక్రయించి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి పడి మృతిచెందాడు. జీఆర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

తడ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానిక నిప్పో పరిశ్రమ ఎదురుగా ఆటో మెకానిక్ షెడ్ నడుపుతున్న శివ శనివారం తాగునీరు తెచ్చుకునేందుకు బైక్‌పై నిప్పో వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లాడు. అక్కడ నీళ్లు పట్టుకొని తిరిగి వస్తుండగా బోడిలింగాలపాడు మలుపువద్ద చెన్నైకు చెందిన బాలాజీ, మనీష్ నెల్లూరుకు బైక్‌పై వెళ్తూ శివ బైక్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రెండు బైక్‌పై ఉన్న ముగ్గురికి గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

పేకాట స్థావరంపై దాడి: ఐదుగురి అరెస్టు

కోట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిట్టేడు పంచాయతీ మైక్రోటవర్ కాలనీ సమీపంలో ఉన్న జామాయిల్ చెట్ల వద్ద పేకాట స్థావరంపై శనివారం ఎస్‌ఐ పవన్‌కుమార్ దాడులు జరిపారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10,160 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



అధ్వానంగా ఉన్న వీరారెడ్డిపల్లి రోడ్డు - చెన్నూరులోని రామలింగయ్య కాలనీ దారికి ఇరువైపులా ముళ్లచెట్లు

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

గూడూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వర్షాల కారణంగా రోడ్లు బురద మయంగా మారడం, గుంతల్లో వర్షపునీరు నిల్వ చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. స్థానిక వీరారెడ్డిపల్లి ప్రాంతం నుంచి చెన్నూరు ప్రధాన రహదారికి రాకపోకలు సాగించే దారి మట్టి రోడ్డు కావడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. వీరారెడ్డిపల్లి ప్రాంతం నుంచి పట్టణంలోకి వచ్చేవారు ఎక్కువగా ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలం బురదమయంగా మారి ప్రయాణం కష్టతరంగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. అదేవిధంగా మండలంలోని చెన్నూరు గ్రామంలోని రామలింగయ్య కాలనీ, జగనన్న కాలనీలకు వెళ్లే ప్రధాన మార్గం మట్టిరోడ్డు కావడంతో పాటు దారికి ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగిపోవడంతో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముళ్లచెట్లు పెరిగి పోవడంతో విషసర్పాల సంచారం ఎక్కువగా ఉందని, రాత్రివేళల్లో చీకటిగా ఉండడంతో ప్రయాణించడానికి ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లను అభివృద్ధి పరచాలని ప్రజలు కోరుతున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యసేవలు అందించాలి

ఓజిలి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ దీటుగా వైద్యసేవలు అందించాలని డీఎంఅండ్‌హెచ్‌వో బాలకృష్ణనాయక్ అన్నారు. ఓజిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో అత్యాధునికమైన ల్యాబ్‌తో పాటు మందులు ఇతర వసతులను సమకూర్చి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసులురెడ్డి, డీపీఎంవో శ్రీనివాసరావు, వైద్యాధికారి డానియేల్, హిమజ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: పాశిం


మల్టీ పర్పస్ భవన నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, టీడీపీ నాయకులు

వాకాడు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తూపిలిపాళెం మత్స్యకార గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ భవనం, సాయిల్ టెస్ట్‌ల్యాబ్, సోలార్ లైట్‌లు, చేపలను ఎండబెట్టుకోవడానికి 8 ప్లాట్‌ఫామ్స్, 150 లైఫ్ జాకెట్లు, చేపల వేట విజయవంతంగా సాగేందుకు 55 జీపీఎస్ యాక్టీవిటీస్, రూ.66 లక్షలతో ఫిషింగ్ బోట్ కోసం రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే బాలిరెడ్డిపాళెం వద్ద రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. తూపిలిపాళెం వద్ద మత్స్యకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మత్స్యకార సంఘం కాపు, మాజీ సర్పంచు మహేంద్ర తూపిలిపాళెం గ్రామంలో మత్స్యకారులు పడుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. పక్కనే ఉన్న ఎన్‌ఐవోటీలో స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. కరెంట్ సమస్య పరిష్కరించాలని, నీటి సమస్యను అధిగమించేందుకు మరో ట్యాంక్‌ను నిర్మించాలని కోరారు. మత్స్యకారుల కోసం కోట, నెల్లూరు ప్రాంతాలకు మరో రెండు బస్సు సర్వీసులను నడిపేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తూపిలిపాళెం గ్రామంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది అర్హత ఉన్న పిల్లలు ఉన్నా ప్రతి విద్యార్థికి రూ.13వేల చొప్పున తల్లుల ఖాతాలో నగదు జమ చేశామన్నారు. రైతులకు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, తహసీల్దారు రామయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, సీఐ హుస్సేన్‌బాషా, ఎస్‌ఐ నాగబాబు, మత్స్యశాఖ ఎఫ్‌డీవో రెడ్యానాయక్, టీడీపీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి, పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, కల్లూరు హరీష్‌నాయుడు, కుంచం దయాకర్, దోశకాయల కృష్ణమూర్తి, తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, పంత్రాంగం అరుణ్, దువ్వూరు వెంకటరమణారెడ్డి, చంద్రారెడ్డి, తడిమి వెంకటేష్, ద్వారకనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

గూడూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసినవారమవుతామని డాక్టర్ రోహిణి అన్నారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎటువంటి హానీ ఉండదన్నారు. నాలుగురోజుల్లో తిరిగి రక్తం పునరుత్పత్తి జరుగుతుందన్నారు. తరచూ రక్తదానం చేయడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు కొత్త రక్తకణాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ రక్తదాతలుగా మారాలన్నారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ప్రసూన, మయూరి శ్యామ్‌యాదవ్, మౌలాలి, గౌరీ, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనం పెంచాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

గూడూరు అర్బన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీల వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో అంగన్‌వాడీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదన్నారు. ఈనెల 16వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పద్మలీల, వాణిశ్రీ, రాజేశ్వరమ్మ, ఇందిరావతి, ప్రభావతి, శివకుమార్, బీవీరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో పూజలు

తడ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిన్నమాంబట్టులో ఉన్న కాశీవిశ్వేశ్వర అన్నపూర్ణాదేవి ఆలయంలో శనివారం సంకట హర చతుర్థశి సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గోపూజ జరిపారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలకు తిరుపాల్, శంకరయ్య కుటుంబసభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించగా తిరుపతి స్విమ్స్ వైద్యుడు కారణి మునస్వామి పర్యవేక్షించారు. అలాగే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.



సూళ్లూరుపేటలో యోగా సనాలు వేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ - వెంకటగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

సూళ్లూరుపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): యోగా సాధన వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం సూళ్లూరుపేట బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో యోగాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోజూ కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించాలని సూచించారు. ఎంపీపీ తనూజారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులురెడ్డి, సీఐ రమణ, యోగా మాస్టర్ రమేష్, నాయకులు రాజేశ్వరరావు, రాజేశ్వరరావు, ఆనంద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గూడూరు: పట్టణంలోని ఏఎరెడ్డి ప్రభుత్వ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రమణయ్య, నిర్మల, యోగా మాస్టర్లు రాజా, మురళీకృష్ణ పాల్గొన్నారు.

డక్కిలి: ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి, ఎంఈవో జగదీష్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు యోగాలో శిక్షణ ఇచ్చారు.

బాలాయపల్లి: మండల కేంద్రంలో డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌రాజు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

చిల్లకూరు: మండలంలోని పంచాయతీల్లో యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, రాజా, జమీర్ బాషా, వేణుగోపాల నాయుడు, పద్మజ, మాధవ, నాగూరయ్య, రమణయ్య, అల్లీబాషా పాల్గొన్నారు.

ఓజిలి: మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఓజిలి ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో అన్నిశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టమూరు: యోగాంధ్ర కార్యక్రమంలో శనివారం మండలం లోని అన్ని పంచాయతీల్లో యోగాపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో మనోహర్ గౌడ్, సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి పూజలు

చిల్లకూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలవకొండ గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పల్లకీసేవ జరిపారు. ఆలయ ఆవరణలో మధ్యాహ్నం అన్నదానం చేశారు.

జెండా దిమ్మెకు శంకుస్థాపన

నాయుడుపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలను ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంఘ నియోజకవర్గ ఇన్‌చార్జి రవి మాదిగ తెలిపారు. శనివారం మండలంలోని పూడేరు గ్రామంలో జెండా దిమ్మెకు ఆయన శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటరమణయ్య, రాఘవులు, కిషోర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

చప్టా వద్ద ఆగిపోయిన భారీ వాహనం

నాయుడుపేట టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట - పాత వెంకటగిరి రోడ్డు సమీపంలో నిర్మించిన చప్టా వద్ద భారీ వాహనం ఇరుక్కుపోయి ఆగిపోయింది. పూణే నుంచి మేనకూరు సెజ్‌లోని ఓ కర్మాగారానికి మెటీరియల్ తీసుకువచ్చిన వాహనం పట్టణంలోని పాత వెంకటగిరి రోడ్డులో చప్టా వద్ద ఆగిపోయింది. దీంతో వాహనచోదకులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

గురుకులంలో టీచర్ల మధ్య ఘర్షణ

వెంకటగిరి టౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): వెంకటగిరిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో టీచర్ల మధ్య గొడవ జరిగింది. పాఠశాలలో అసిస్టెంట్ ట్రైనీ ప్రిన్సిపాల్ పోస్టు విషయమై టీచర్లు హుస్సేన్, పరంధామయ్య మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. ఒకరినొకరు అసభ్య పదజాలంతో దూషించుకున్నారు.

బలిజలను బీసీల్లో చేర్చాలి

వెంకటగిరి టౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి) బలిజలను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఒంగోలుకు చెందిన సానా ప్రసాద్ రాయల్ చిత్తూరు నుంచి అమరావతికి పాదయాత్ర చేపట్టారు. శనివారం వెంకటగిరికి చేరుకున్న ఆయనకు స్థానిక బలిజసంఘం నాయకులు తోట కృష్ణయ్య ఆధ్వర్యంలో సంఘీబావం తెలిపారు. అనంతరం పోలేరమ్మకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీరం రాజేశ్వరరావు, మంకు ఆనంద్, గొల్లగుంట రాము పాల్గొన్నారు.

శ్రీవారికి వసంతోత్సవం

గూడూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక రాజావీధిలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం పూజ చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ పూర్ణాహుతి పూజలు జరిపారు. రాత్రి ధ్వజావరోహణం నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ రామమోహన్ రావు, ఈవో రవికృష్ణ, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వెంకటగిరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తోలిమిట్టకు చెందిన నాగబోతు సాయికుమార్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు దెబ్బతిన్నాయి. ఆయన కుటుంబానికి శ్రీకృష్ణ దేవరాయ కాపు, బలిజ, తెలగ సంఘం ఆధ్వర్యంలో రూ.15 వేలు అందించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గుండు మనోజ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.